


SHIVA SURYA TELUGU DAILY
# శివసూర్య
RNI APTEL : 2023/88704
తెలుగు దిన పత్రిక




కర్నూలు సంపుటి : 03, సంచిక : 309 ఛీఫ్ ఎడిటర్.. పేజిలు : 08, వెల రూ. 2రూ/ మంగళవారం - 14 - జులై - 2026

Published From Kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad

## గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

ఏ రోజూ రాష్ట్రంలో ఆవులను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు ఆదేశం

ఉత్తర్వులను సుప్రీంకోర్టులో సవాల్ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

పదేళ్లు దాటిన లేదా సంతానోత్పత్తికి పనికిరాని జంతువుల వధకు అనుమతి ఉందని వాదన

హైకోర్టు ఉత్తర్వులకు సవరణ అవసరమన్న సుప్రీంకోర్టు




ఢిల్లీ,: ఆవులు, దూడల వధపై మద్రాస్ హైకోర్టు జారీ చేసిన కీలక ఆదేశాలకు సుప్రీంకోర్టు సోమవారం తాత్కాలికంగా నిలిపివేసింది. బక్రీద్ సందర్భంగా మాత్రమే కాకుండా ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది.

## ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్..? జాబితాలో ట్రంప్, మెలోనీ, మెక్రాన్ పేర్లు!




అమెరికా, యూరప్ నేతలే లక్ష్యంగా హిట్‌లిస్ట్ ప్రచురించిన ఇరాన్ పత్రిక

అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగానే ఈ జాబితా అంటూ ప్రకటన

ప్రతీకారం తీర్చుకుంటామని, నేరస్థుల జాబితా సిద్ధంగా ఉందని మొజ్తబా ఖమేనీ హెచ్చరిక

## బద్రీనాథ్ విరాళాల దుర్వినియోగం కేసు.. 32 రోజుల సీసీటీవీ ఫుటేజీ మిస్సింగ్




ఢిల్లీ,: శ్రీ బద్రీనాథ్ ధామ్‌లో భక్తుల విరాళాల దుర్వినియోగం కేసు దర్యాప్తులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో అత్యంత ముఖ్యమైన ఆధారంగా భావిస్తున్న 32 రోజుల సీసీటీవీ ఫుటేజీ కనిపించకుండా పోయినట్లు వెల్లడైంది. తొలుత 45 రోజుల వీడియో రికార్డింగ్‌ను భద్రపరిచినట్లు అధికారులు తెలిపినా.. దర్యాప్తు బృందానికి అందులో 32 రోజుల ఫుటేజీ అందలేదని సమాచారం. ప్రస్తుతం ఆ వీడియోలను తిరిగి పొందేందుకు సాంకేతిక నిపుణులు ప్రయత్నాలు చేస్తున్నారు.




## 'హిందూ రాష్ట్రం' అంటూ బాబా రాందేవ్ వ్యాఖ్యలు.. విపక్షాల ఆగ్రహం

ఢిల్లీ,: యోగా గురువు బాబా రాందేవ్ చేసిన "హిందూ రాష్ట్రం" వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ, మతపరమైన చర్చలకు దారితీశాయి. భారతీయులందరి పూర్వీకులు ఒక్కరేనని, అందువల్ల హిందూ రాష్ట్రం అనే భావన పట్ల మైనారిటీలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ వ్యాఖ్యలపై విపక్ష నేతలు, మత పెద్దల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న

## 'సింగరేణి భరోసా యాత్ర' ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యం

హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి ప్రారంభం

కిషన్ రెడ్డి, రాంచందర్ రావు సహా పలువురు నేతలతో 2 రోజుల యాత్రకు శ్రీకారం

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపణ

మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించారని వెల్లడి




అమరావతి,: సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)కు కేంద్ర ప్రభుత్వం తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయించిన నిర్ణయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు తెలంగాణ బీజేపీ సోమవారం 'సింగరేణి భరోసా యాత్ర'ను ప్రారంభించింది. హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు,

# జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో సీఎం భేటీ

- జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చ
- నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామన్నా సీఎం



హైదరాబాద్, : జాతీయ ఎస్సీ కమిషన్ చైర్మన్ కిషోర్ మక్వానాతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడారు. రాష్ట్రంలో విద్యార్థుల మధ్య కుల వివక్షను దూరం చేసేందుకు కీలక చర్యలు చేపట్టామని వ్యాఖ్యానించారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. వచ్చే అకడమిక్ ఇయర్ నుంచి వీటిని అందుబాటులోకి తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. నర్సరీ నుంచి 12వ తరగతి వరకు విద్యను అందించేందుకు తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేశామని సీఎం వ్యాఖ్యానించారు. విద్యార్థులకు బ్రేక్‌ఫాస్ట్, లంచ్ స్కూల్లోనే అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. విద్యార్థులకు రవాణా సౌకర్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కోర్ అర్బన్ రీజియన్ లోపల ఉన్న ప్రాంతంలో మొదటగా వీలైనన్ని తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ సంఖ్యను పెంచుతున్నామని వివరించారు. రాష్ట్రంలో ఉన్న ఎస్సీలకు వారి జనాభా శాతం కంటే ఎక్కువ అవకాశాలను కల్పిస్తున్నామని సీఎం వెల్లడించారు. రాజకీయాల్లో, ఇతర రంగాల్లో కీలక స్థానాల్లో ఎస్సీలకు అవకాశాలు కల్పించామని వ్యాఖ్యానించారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేస్తున్నామని తెలిపారు. ఎస్సీల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్రం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందించేలా చొరవ చూపాలని సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్.. రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసు!

ఎమ్మెల్యేల కొనుగోలుకు బీజేపీ యత్నించిందని ఒమర్ ఆరోపణ

ఏడు రోజుల్లో బహిరంగ క్షమాపణ చెప్పాలని నోటీసులో బీజేపీ డిమాండ్

లేదంటే సివిల్, క్రిమినల్ చర్యలు తప్పవని హెచ్చరిక

ఆరోపణలు నిరాధారమైనవని కొట్టిపారేసిన కాషాయదళం

ఢిల్లీ,: జమ్మూకశ్మీర్‌లో రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. తమ ప్రభుత్వాన్ని కూల్చేందుకు




ఎమ్మెల్యేలను కొనుగోలు చేసేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందంటూ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఈ ఆరోపణలను తీవ్రంగా పరిగణించిన బీజేపీ, ఒమర్ అబ్దుల్లాకు రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసును జారీ చేసింది. ఏడు రోజుల్లోగా తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేదంటే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది.




## పోలవరం, బనకచర్లపై పిటిషన్.. తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

## షాబాద్ హత్యలపై హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు




హైదరాబాద్, : షాబాద్ నరరూప రాక్షసుడు రాజ్ కుమార్ కేసు విషయంలో మాజీ మంత్రి హరీష్ రావు సంచలన ఆరోపణలు చేశారు. "సీఎం రేవంత్ రెడ్డి సన్నిహితుడు, ఓ మార్కెట్ కమిటీ చైర్మన్ రూ.20 లక్షలు లంచం తీసుకొని ఆరుహత్యల నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్టు కాకుండా కాపాడారు. మార్కెట్ కమిటీ చైర్మన్ అండదండలతో పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్‌ను పోలీసులు అరెస్ట్ చేయకుండా 45 రోజులు టైమ్ ఇచ్చి కాపాడారు. ఈలోపు నిందితుడు కోర్టుకు పోయి బెయిల్ తెచ్చుకొని ఆరుగురిని హత్య చేశాడు" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్సార్సీపీ స్పోక్స్‌పర్సన్ నాగార్జున యాదవ్ అనే నాయకుడు రేవంత్ రెడ్డిని పెయింట్ వేస్తారు అన్నందుకే ఆయనను అరెస్ట్ చేశారని, నల్లబాలు ట్విట్టర్‌లో ట్వీట్ చేస్తే పోలీసులు అతనిని జైలుకు తరలించారు.

## స్వలాభం కోసమే రాయలసీమ లిఫ్ట్ తాకట్టు.. చంద్రబాబుపై సజ్జల ఫైర్




నెల్లూరులో రౌండ్‌టేబుల్ సమావేశం

ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తే చంద్రబాబు ప్రభుత్వ విధానాల అసలు స్వరూపం అర్థమవుతుంది

# పవన్‌కు ఫ్యాన్స్ ఎక్కువ.. ఇప్పుడే జనాల్లోకి రాకుండా విశ్రాంతి తీసుకోమని చెప్పాను

- పిచ్చుకలంక గ్రామంలో రైతులతో ముఖాముఖి
- పవన్ కల్యాణ్ ఆరోగ్యం దృష్ట్యా విశ్రాంతి తీసుకోవాలని సూచించానన్న చంద్రబాబు
- పుష్కరాల లోపే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ
- రూ.152 కోట్లతో ధవళేశ్వరం బ్యారేజీకి 117 కొత్త గేట్ల ఏర్పాటు పనుల ప్రారంభం
- గత ప్రభుత్వం గంజాయిని ప్రోత్సహించిందని, గొడ్డలి పార్టీతోనే సమస్య అని విమర్శ
- త్వరలోనే అఖండ గోదావరి ప్రాజెక్టును తీసుకొస్తామని వెల్లడి




అమరావతి,: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు అభిమానులు చాలా ఎక్కువని, ఆయన ఆరోగ్యం దృష్ట్యా ప్రస్తుతానికి జనంలోకి రాకుండా పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని తాను సూచించినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట నియోజకవర్గంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పిచ్చుకలంక గ్రామంలో రైతులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడుతూ.. పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "పవన్ కల్యాణ్‌కు భుజం నొప్పితో ఆపరేషన్ జరిగింది. ఆయన్ను పరామర్శించడానికి నేను ముంబై వెళ్లాను. ఆరోగ్యం ఇంకా పూర్తిగా కుదుటపడలేదు. అయినా ప్రజల్లోకి వస్తానని డిప్యూటీ సీఎం అంటున్నారు. అభిమానుల తాకిడి వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

## 'వ్యూహం' మార్చుకుంటున్న వైసీపీ?




- 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ
- 'సరికొత్త వ్యూహం'తో ముందుకు వస్తుందా?
- కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం

అమరావతి,: 2029 అసెంబ్లీ ఎన్నికల్లో గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్న విపక్ష వైసీపీ 'సరికొత్త వ్యూహం'తో ముందుకు వస్తుందా? అన్న చర్చ జరుగుతోంది. కూటమిలోని మూడు పార్టీలు మళ్లీ కలిసికట్టుగా పోటీ అంటుండటంతో తమ గెలుపునకు సరైన వ్యూహం అవసరమని వైసీపీ గుర్తించిందని చెబుతున్నారు. దీంతో కొత్త రాజకీయ ఎత్తుగడతో ప్రజల ముందుకు రావాలనే ఆలోచనకు ఆ పార్టీ అధిష్టానం వచ్చిందని చెబుతున్నారు.ప్రధానంగా పార్టీకి ఇప్పటివరకు రాజకీయ వ్యూహాలు అందిస్తున్న 'ఐ-ప్యాక్'ను వదిలించుకోవాలని నిర్ణయించుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఐ ప్యాక్ స్థానంలో తమిళనాడులోని టీవీకే పార్టీకి వ్యూహకర్తగా పనిచేసిన కపిల్ సాహును వ్యూహకర్తగా నియమించుకోవాలని వైసీపీ భావిస్తోందని చెబుతున్నారు. దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు,వైసీపీ సన్నాహాలు మొదలు పెట్టినట్లేనని అంటున్నారు.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు... ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?: మంత్రి కొల్లు రవీంద్ర




- పరామర్శల పేరుతో జగన్ దొంగ నాటకాలు ఆడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర విమర్శ
- విశాఖ పడవ ప్రమాద బాధితులకు 72 గంటల్లోనే రూ.10 లక్షల సాయం అందించిన ప్రభుత్వం
- వైసీపీ హయాంలో 63 మత్స్యకార కుటుంబాలను పట్టించుకోలేదని ఆరోపణ
- వేట నిషేధ భృతిని రూ.20 వేలకు పెంచి అందించిన కూటమి సర్కార్

## గోవధ కేసు.. సీఎం విజయ్ ప్రభుత్వానికి సుప్రీంకోర్టులో ఊరట!

మొదటి పేజి తరువాయి

ఏ రోజూ రాష్ట్రంలో ఆవులు, దూడలను వధించకుండా చర్యలు తీసుకోవాలని హైకోర్టు తమిళనాడు ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ ఉత్తర్వులను సవాలు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం హైకోర్టు ఆదేశాల అమలుపై స్టే విధిస్తూ ప్రతివాదులకు నోటీసులు జారీ చేసింది. 1958 తమిళనాడు జంతు సంరక్షణ చట్టంలోని నిబంధనలకు విరుద్ధంగా హైకోర్టు సంపూర్ణ నిషేధం విధించిందని రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఆ చట్టం ప్రకారం 10 ఏళ్లు దాటిన లేదా వ్యవసాయం, సంతానోత్పత్తికి పనికిరాని పశువులకు సంబంధిత అధికారుల ధ్రువీకరణతో వధకు అనుమతి ఉందని ప్రభుత్వం వాదించింది. అలాంటి చట్టపరమైన వెసులుబాట్లు ఉన్నప్పటికీ అన్ని సందర్భాల్లోనూ వధను పూర్తిగా నిషేధించడం చట్ట పరిధిని మించిపోయిన చర్య అని పేర్కొంది. వాదనలు విన్న సుప్రీంకోర్టు, మద్రాస్ హైకోర్టు ఉత్తర్వులకు "సవరణ అవసరం ఉంది" అని వ్యాఖ్యానించింది. దీంతో హైకోర్టు ఇచ్చిన ఆదేశాల అమలును తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు నిలిపివేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై ప్రతివాదుల నుంచి సమాధానం కోరుతూ విచారణను వాయిదా వేసింది. బహిరంగ ప్రదేశాల్లో అక్రమంగా ఆవులను వధిస్తున్నారని ఆరోపిస్తూ ఇందు మక్కల్ కట్చి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూర్య మద్రాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన హైకోర్టు, అధికారికంగా గుర్తింపు పొందిన కబేళాల్లో మాత్రమే జంతువుల వధ జరగాలని స్పష్టం చేసింది. అలాగే రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాల్లోని ఆర్టికల్-48ను ప్రస్తావిస్తూ ఆవులు, దూడల వధను నిరోధించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది. అయితే ఈ ఆదేశాలు చట్టాన్ని మించిపోయాయని రాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేయడంతో వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.

## ప్రపంచ నేతలే లక్ష్యంగా ఇరాన్ హిట్‌లిస్ట్..?
## జాబితాలో ట్రంప్, మెలోనీ, మెక్రాన్ పేర్లు!

ఢిల్లీ,: ఇరాన్‌లో ఓ ప్రముఖ వార్తాపత్రిక ప్రచురించిన కథనం అంతర్జాతీయంగా తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఇరాన్ దివంగత మాజీ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యకు ప్రతీకారంగా అమెరికా, ఇజ్రాయెల్, యూరప్ దేశాల అధినేతలే లక్ష్యంగా ఒక 'హిట్‌లిస్ట్'ను ఆ పత్రిక విడుదల చేసింది. రాజధాని టెహ్రాన్ అధికార వర్గాల ఆధ్వర్యంలో నడిచే 'హమ్‌షహ్రీ' అనే వార్తాపత్రిక 13 మంది విదేశీ నేతల ఫొటోలతో కూడిన ఒక ఇన్ఫోగ్రాఫిక్‌ను నిన్న రాత్రి ఆన్‌లైన్‌లో ప్రచురించింది. ఇది ప్రపంచవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఫిబ్రవరి 28న మధ్యప్రాచ్య యుద్ధం మొదటి రోజున అమెరికా-ఇజ్రాయెల్ దాడుల్లో అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఆయన తర్వాత సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన కుమారుడు మొజ్తబా ఖమేనీ ప్రతీకార ప్రతిజ్ఞ చేశారు. "ప్రతీకారం తీర్చుకోవడం మా జాతి సంకల్పం. అది కచ్చితంగా నెరవేరుతుంది. జాబితాలో పేర్లున్న ఈ నేరస్థులు.. మంచం మీదే ప్రశాంతంగా చనిపోవాలన్న కోరికను తమతో పాటే సమాధిలోకి తీసుకువెళతారు" అని తన తండ్రి అంత్యక్రియల తర్వాత మొజ్తబా హెచ్చరించారు. అయితే, ఆయన తన సందేశంలో ఎవరి పేర్లనూ బయటపెట్టలేదు. 'హమ్‌షహ్రీ' పత్రిక విడుదల చేసిన జాబితాలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు, బ్రిటన్ ఆపద్ధర్మ ప్రధాని కీర్ స్టార్మర్, ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్, ఇటలీ ప్రధాని జార్జియా మెలోనీ, జర్మన్ ఛాన్సలర్ ఫ్రెడ్రిక్ మెర్జ్‌ల పేర్లు ఉన్నాయి. వీరితో పాటు అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియో, రక్షణ కార్యదర్శి పీట్ హెగ్సెత్ కూడా ఈ జాబితాలో ఉన్నారు. అయితే, పత్రిక ప్రింట్ ఎడిషన్‌లో ఈ జాబితా కనిపించకపోవడం గమనార్హం. ఇది కేవలం పత్రిక ప్రచురించిన జాబితానే తప్ప, ఇరాన్ ప్రభుత్వం అధికారికంగా విడుదల చేసింది కాదని తెలుస్తోంది. యుద్ధ సమయంలో తమ భూభాగంపై జరిగిన దాడులను ఖండించడంలో యూరప్ దేశాలు విఫలమయ్యాయని, అమెరికా సైనిక విమానాలకు తమ గగనతలాన్ని ఉపయోగించుకునేందుకు అనుమతినిచ్చి ఆ నేరంలో పాలుపంచుకున్నాయని ఇరాన్ ఆరోపిస్తోంది. ఇదిలా ఉండగా, యుద్ధానికి ముందు నుంచే కనిపించకుండా పోయిన మొజ్తబా ఖమేనీ.. తన తండ్రిపై జరిగిన దాడుల్లో గాయపడినట్లు వార్తలు వస్తున్నాయి.

## బద్రీనాథ్ విరాళాల దుర్వినియోగం కేసు..
## 32 రోజుల సీసీటీవీ ఫుటేజీ మిస్సింగ్

మొదటి పేజి తరువాయి

దర్యాప్తు బృందానికి అందులో 32 రోజుల ఫుటేజీ అందలేదని సమాచారం. ప్రస్తుతం ఆ వీడియోలను తిరిగి పొందేందుకు సాంకేతిక నిపుణులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ ఘటనపై ఏర్పాటు చేసిన నాలుగు మంది సభ్యుల దర్యాప్తు కమిటీ విచారణ పూర్తి చేసి దేవస్థానం సీఈఓకు 18 పేజీల నివేదిక సమర్పించింది. ప్రాథమిక విచారణలో భక్తుల విరాళాలు, విలువైన వస్తువుల దుర్వినియోగం ఒక్కసారి కాదు, పలుమార్లు జరిగినట్లు గుర్తించినట్లు సమాచారం. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా విరాళాల లెక్కింపు గదిలో మరిన్ని సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, ఆలయ ప్రదక్షిణ మార్గంలోని 'బ్లైండ్ స్పాట్స్' అన్నింటినీ నిఘా పరిధిలోకి తీసుకురావాలని కమిటీ సూచించింది. ఘటనకు కేవలం 14 రోజుల ముందు సీసీటీవీ ఫుటేజీ మాత్రమే లభించినట్లు తెలిసింది. గతంలో ఏర్పాటు చేసిన కెమెరాల స్టోరేజ్ సామర్థ్యం కేవలం 15 రోజులకే పరిమితమై ఉండటంతో పాత రికార్డులు అందుబాటులో లేకపోయాయి. జులై 2 నాటి వీడియోలో నిందితుడు డబ్బు దుర్వినియోగం చేస్తున్న దృశ్యాలు కనిపించినట్లు అధికారులు గుర్తించారు. అలాగే ఆ ఘటనకు ముందు 14 రోజుల ఫుటేజీలో కూడా కొన్ని కీలక ఆధారాలు లభించినట్లు సమాచారం. ఈ కేసులో పారదర్శకత కోసం జులై 7న శ్రీ బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ ఛైర్మన్ కార్యాలయంలో వ్యక్తిగత సహాయకుడిగా పనిచేస్తున్న ప్రమోద్ నౌటియాల్‌ను సస్పెండ్ చేసింది. విధుల నిర్వహణలో తీవ్ర అక్రమాలు జరిగినట్లు ప్రాథమికంగా తేలడంతో ఆయనకు ముందుగా షోకాజ్ నోటీసు జారీ చేశారు. అనంతరం కమిటీ నిర్వహించిన విచారణలో ఆరోపణలకు ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు గుర్తించడంతో తదుపరి చర్యలు చేపట్టింది.

## 'హిందూ రాష్ట్రం' అంటూ
## బాబా రాందేవ్ వ్యాఖ్యలు.. విపక్షాల ఆగ్రహం



మొదటి పేజి తరువాయి

అయితే, ఈ వ్యాఖ్యలపై విపక్ష నేతలు, మత పెద్దల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటీవల ఒక కార్యక్రమంలో పాల్గొన్న బాబా రాందేవ్, 2009లో తాను ఇస్లామిక్ దేవ్‌బంద్‌ను సందర్శించిన సందర్భాన్ని గుర్తుచేసుకున్నారు. "మన మతాలు వేరు కావచ్చు, కానీ మనందరి పూర్వీకులు సనాతన హిందూ ఆర్య-వైదికులే. అందుకే హిందూ రాష్ట్రం అనే ఆలోచన పట్ల ఎవరూ భయపడాల్సిన పనిలేదు. భారతదేశంలో ముస్లింలు, క్రైస్తవులకు ఎలాంటి ముప్పు ఉండదు" అని ఆయన భరోసా ఇచ్చారు. తమ మత విశ్వాసాలను అనుసరిస్తూనే, పూర్వీకుల సంప్రదాయాలను గౌరవించాలని ఆయన సూచించారు. రాందేవ్ వ్యాఖ్యలపై విపక్షాలు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తాయి. అందరి మూలాలు ఒక్కటే అయినప్పుడు, సమాజంలో ఎందుకు విభజన సృష్టిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్ ప్రశ్నించారు. భారత రాజ్యాంగం ప్రకారం దేశం లౌకిక రాజ్యమని, దానిని ప్రతి ఒక్కరూ గౌరవించాలని మజ్లిస్ పార్టీ అధికార ప్రతినిధి వారిస్ పఠాన్ హితవు పలికారు. దేశంలోని ప్రధాన సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీజేపీ ఇటువంటి వ్యాఖ్యలను ప్రోత్సహిస్తోందని సమాజ్‌వాదీ పార్టీ నేత ఫక్రుల్ హసన్ చాంద్ ఆరోపించారు. మరోవైపు, పలువురు ముస్లిం మత పెద్దలు సైతం ఈ వ్యాఖ్యలను తప్పుబట్టారు. దేశంలో మత సామరస్యాన్ని దెబ్బతీసేలా, సమాజాన్ని విడదీసేలా మాట్లాడటం ఎంతమాత్రం సమంజసం కాదని వారు అభిప్రాయపడ్డారు.

## 'సింగరేణి భరోసా యాత్ర'
## ప్రారంభించిన తెలంగాణ బీజేపీ

మొదటి పేజి తరువాయి



హైదరాబాద్‌లోని పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తదితర నేతలు ఈ రెండు రోజుల యాత్రకు శ్రీకారం చుట్టారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్న వారికి పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికాయి. ఈ యాత్రలో భాగంగా నాలుగు జిల్లాల్లోని సింగరేణి గనుల కార్మికులను కలిసి, సంస్థ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను వివరించనున్నట్లు బీజేపీ నేతలు తెలిపారు. తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్ కేటాయింపు వల్ల సింగరేణి దీర్ఘకాలిక ఆర్థిక వృద్ధికి బలం చేకూరుతుందని, దీంతో కార్మికుల్లో విశ్వాసం పెరిగిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. యాత్ర ప్రారంభానికి ముందు మాట్లాడిన రాంచందర్ రావు, గత బీఆర్ఎస్ ప్రభుత్వం, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రెండూ సింగరేణిని నిర్లక్ష్యం చేశాయని ఆరోపించారు. ఈ కారణంగానే ప్రభుత్వ రంగ సంస్థ ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటోందని అన్నారు. మరోవైపు ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మాత్రం సింగరేణిని బలోపేతం చేయడానికి కృషి చేస్తోందని పేర్కొన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ తాడిచెర్ల-2 బొగ్గు బ్లాక్‌ను సింగరేణికి కేటాయించడం చరిత్రాత్మక నిర్ణయమని అన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బొగ్గు బ్లాక్‌లు వేలం ద్వారా కేటాయించాల్సి ఉన్నప్పటికీ, చట్టపరమైన అవకాశాలను పరిశీలించి, న్యాయ సలహా తీసుకున్న అనంతరం మోదీ ప్రత్యేకంగా ఈ బ్లాక్‌ను సింగరేణికి కేటాయించే నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. ట్రేడ్ యూనియన్ల విజ్ఞప్తి మేరకు తాను ప్రధానితో చర్చించి ఈ కేటాయింపును సాధించామని చెప్పారు.

## పవన్‌కు ఫ్యాన్స్ ఎక్కువ.. ఇప్పుడే జనాల్లోకి రాకుండా విశ్రాంతి తీసుకోమని చెప్పాను

మొదటి పేజి తరువాయి



అభిమానుల తాకిడి వల్ల కొన్నిసార్లు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఆరోగ్యం బాగుంటేనే ప్రజలకు మరింత బాగా సేవ చేయగలరు. అందుకే పూర్తి ఆరోగ్యవంతుడయ్యే వరకు విశ్రాంతి తీసుకోమని చెప్పాను" అని చంద్రబాబు వివరించారు. ప్రధాని మోదీ, తాను, పవన్ కల్యాణ్ కలిసి రాష్ట్రాన్ని విధ్వంసం నుంచి వికాసం వైపు నడిపిస్తున్నామని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టుకుంటున్నామని స్పష్టం చేశారు.

పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం

గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. 2014-19 మధ్య కాలంలో తమ ప్రభుత్వం 72% పనులు పూర్తి చేస్తే, గడిచిన ఐదేళ్లలో గత ప్రభుత్వం కేవలం 2% పనులు మాత్రమే చేసి డయాఫ్రమ్ వాల్‌ను గోదావరి పాలు చేసిందని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పనులను పరుగులు పెట్టిస్తున్నామని, ప్రాజెక్టును 89 శాతం పూర్తి చేశామని తెలిపారు. పోలవరం నిర్వాసితులకు పూర్తిస్థాయిలో పరిహారం అందించి న్యాయం చేస్తామన్నారు.

ధవళేశ్వరం బ్యారేజీకి కొత్త కళ

పర్యటనలో భాగంగా తొలుత ధవళేశ్వరం వద్ద సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీకి రూ.152 కోట్ల వ్యయంతో 117 కొత్త గేట్ల ఏర్పాటు పనులను చంద్రబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గోదావరి డెల్టాకు కాటన్ దొర చేసిన సేవలను స్మరించుకున్నారు. బ్యారేజీ గేట్లు, ఎలక్ట్రికల్ వ్యవస్థలు దెబ్బతింటే గత ప్రభుత్వం కనీసం గ్రీజు కూడా పెట్టలేదని, తమ ప్రభుత్వం 9 నెలల్లో కొత్త గేట్లను అమరుస్తుందని తెలిపారు. త్వరలో అఖండ గోదావరి ప్రాజెక్టును కూడా తీసుకొస్తామని ప్రకటించారు.

'గొడ్డలి పార్టీ'తోనే సమస్య

గత ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రంలో గంజాయిని ప్రోత్సహించి యువత భవిష్యత్తును నాశనం చేశారని ఆరోపించారు. "నాకు రౌడీలు, బ్లేడ్ బ్యాచ్‌లతో సమస్య లేదు. కానీ ఇప్పుడు గొడ్డలి పార్టీతోనే సమస్య వస్తోంది. వారు పవన్ కల్యాణ్ కుటుంబ సభ్యులపై కూడా వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారు. సోషల్ మీడియాలో అసభ్యంగా మాట్లాడే వారికి స్టూడియోలు పెట్టిస్తూ ఫైనాన్స్ చేస్తున్నారు" అని మండిపడ్డారు. గంజాయి మత్తులో ఆడబిడ్డల జోలికి వస్తే వారికి అదే చివరి రోజు అవుతుందని హెచ్చరించారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా, ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని చంద్రబాబు తెలిపారు. ఈ నెలలోనే 'తల్లికి వందనం' నిధులు జమ చేస్తామని, 'అన్నదాత సుఖీభవ' కింద రైతులకు సాయం అందించామని గుర్తుచేశారు. కోనసీమకు రైల్వే లైన్ తీసుకురావడంతో పాటు, పిచ్చుకలంక, బొబ్బర్లంక ప్రాంతాల్లో పర్యాటకాన్ని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి జిల్లాల ప్రజలు 2024 ఎన్నికల్లో అఖండ మెజార్టీ ఇచ్చి తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని చంద్రబాబు పేర్కొన్నారు.

## 'వ్యూహం' మార్చుకుంటున్న వైసీపీ?

మొదటి పేజి తరువాయి



దీంతో వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు,వైసీపీ సన్నాహాలు మొదలు పెట్టినట్లేనని అంటున్నారు. రెండేళ్ల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర ఓటమి ఎదుర్కొన్న వైసీపీ మూడేళ్ల తర్వాత జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ గెలవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇందుకోసం అనేక వ్యూహాలను సిద్ధం చేస్తోంది. ఇందులో ప్రధానమైనది పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి పాదయాత్ర ఒకటి అయితే, రెండోది పార్టీకి సరైన ఎన్నికల వ్యూహాలు అందించే బృందంగా భావిస్తున్నారు. 2019 ఎన్నికల్లో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ సలహాలు, సూచనలతో రికార్డు విజయాన్ని సొంతం చేసుకున్న వైసీపీ.. గత ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ బృందంలోని రిషిరాజ్ సింగ్ వ్యూహాలతో బోల్తా కొట్టింది. అయితే ఈ సారి తమిళనాడులో టీవీకే పార్టీని అధికారంలోకి తీసుకువచ్చిన కపిల్ సాహు వైపు చూస్తోందని కొద్దిరోజులుగా విస్తృత ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ కిషోర్ బృందానికే చెందిన కపిల్ సాహు ప్రస్తుతం సొంతంగా పనిచేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రధానంగా డిజిటల్ ప్రచారంలో కపిల్ సాహుకు మంచి గుర్తింపు ఉందని చెబుతున్నారు. తమిళనాడులో టీవీకే పార్టీకి రాజకీయ వ్యూహాలు అందించిన కపిల్ సాహు సైలెంట్ గా టార్గెట్ ను కొట్టడమే హాట్ టాపిక్ అవుతోంది. ఎన్నికలకు ముందు ఎటువంటి అంచనాలు లేని టీవీకేని ఏకంగా ప్రభుత్వంలోకి తీసుకురావడానికి కపిల్ సాహు వ్యూహాలు బాగా పనికొచ్చాయని చెబుతున్నారు. రెండు బలమైన ప్రాంతీయ పార్టీలను మట్టి కరిపించి టీవీకేను ఓటర్లకు చేరువ చేయడంలో కపిల్ సాహు సక్సెస్ అయ్యారని అంటున్నారు. ఇదే అంశం వైసీపీని ఆకర్షిస్తోందని అంటున్నారు. కూటమి పార్టీలు కలిసి వుంటే ఓట్లు చీలడం కష్టమనే అభిప్రాయంతో ఉన్న వైసీపీ.. కూటమికి విరుగుడుగా వ్యూహాలు రచించే సరైన స్ట్రాటజిస్టు కోసం అన్వేషిస్తున్న క్రమంలో కపిల్ సాహు పేరు తెరపైకి వచ్చిందని అంటున్నారు. దీంతో ఆయనతో ప్రస్తుతం చర్చలు కొనసాగుతున్నాయని చెబుతున్నారు. కపిల్ సాహుతో ఒప్పందం కుదిరితే రిషిరాజ్ సింగ్ కు చెందిన ఐ-ప్యాక్ స్థానంలో కపిల్ సాహు సెల్ఫ్-ఎంప్లాయిడ్ బృందం తెరపైకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయని చెబుతున్నారు. కాగా, వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడాలా? అన్న ప్రశ్న పార్టీలో విస్తృతంగా వినిపిస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీకి మరమ్మతులు చేయకుండా ఏం చేసినా ఉపయోగం లేదనే వాదన బలంగానే వ్యక్తమవుతోందని చెబుతున్నారు.

## మత్స్యకారుల మరణాలపై జగన్ శవ రాజకీయాలు చేస్తున్నారు...
## ఏ ముఖం పెట్టుకుని పరామర్శిస్తారు?: మంత్రి కొల్లు రవీంద్ర



అమరావతి,: ఐదేళ్ల పాలనలో అన్ని వర్గాల ప్రజలను దారుణంగా మోసం చేసి, నట్టేట ముంచి, ఇప్పుడు ఏ మొహం పెట్టుకుని పరామర్శల పేరుతో దొంగ నాటకాలు ఆడుతున్నారని వైసీపీ అధినేత జగన్ పై రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. మత్స్యకారుల కడుపు కొట్టి, వారి నోటికాడి కూడు లాక్కున్న జగన్ రెడ్డి.. ఇప్పుడు పెద్ద యోగ్యుడిలా పరామర్శల డ్రామాలు ఆడటం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. విశాఖపట్నం సముద్ర తీరంలో ఇటీవల జరిగిన పడవ ప్రమాదంపై ప్రభుత్వం తక్షణం స్పందించిందని కొల్లు రవీంద్ర తెలిపారు. ప్రమాద సమాచారం అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో నేవీ, కోస్ట్ గార్డ్ బృందాలను రంగంలోకి దించి గాలింపు చర్యలు చేపట్టామన్నారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన మత్స్యకారుడు చిన్నా అందించిన సమాచారంతో 72 గంటల పాటు గాలించినా మిగతా ఆరుగురి ఆచూకీ లభించలేదన్నారు. కోస్ట్ గార్డ్, త్రీ-మెన్ కమిటీ నివేదికల ఆధారంగా వారు మరణించినట్లు నిర్ధారించి, కేవలం 72 గంటల వ్యవధిలోనే బాధిత కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా చెక్కులను అందించామని వివరించారు. భారతదేశ చరిత్రలోనే ఇంత వేగంగా సాయం అందించిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు. ఇలాంటి దురదృష్టకర ఘటనను కూడా జగన్ రాజకీయం చేస్తున్నారని కొల్లు రవీంద్ర మండిపడ్డారు. "ప్రభుత్వం బాధితులకు కొండంత ధైర్యాన్నిస్తే.. మీరు శవ రాజకీయాలు చేయడానికి వెళ్తున్నారా?" అని ప్రశ్నించారు. గతంలో వైజాగ్ హార్బర్‌లో 45 బోట్లు కాలి బూడిదైతే కనీసం పలకరించని జగన్, ఇప్పుడు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో 63 మంది మత్స్యకారులు సముద్రంలో గల్లంతై చనిపోతే, వారి కుటుంబాలకు డెత్ సర్టిఫికెట్లు కూడా ఇప్పించలేని దౌర్భాగ్యపు ముఖ్యమంత్రి జగన్ అని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ 63 కుటుంబాలకు రూ. 3.15 కోట్ల సాయం అందించి ఆదుకుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు అండగా నిలుస్తోందని రవీంద్ర వివరించారు. వేట నిషేధ భృతిని ఏకంగా రూ. 20,000కి పెంచి, రూ. 258 కోట్లకు పైగా నిధులను వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. మత్స్యకారుల చెరువుల హక్కులను కాలరాసేందుకు జగన్ తెచ్చిన దుర్మార్గపు జీవో నెం. 217ను రద్దు చేశామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర వాటా ఇవ్వకుండా నిర్వీర్యం చేసిన ఘనత జగన్‌కే దక్కుతుందని ఎద్దేవా చేశారు. గతంలో హుద్‌హుద్ తుపాను సమయంలో చంద్రబాబు దెబ్బతిన్న బోట్లకు రూ. 6 లక్షల చొప్పున సాయం అందించారని, వేలమంది ఆక్వా రైతులను ఆదుకున్నారని గుర్తుచేశారు. మత్స్యకారుల రక్షణ కోసం 4,560 శాటిలైట్ ట్రాన్స్‌పాండర్లను ఉచితంగా అందించామని, 9 ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాన్ని వేగవంతం చేశామని తెలిపారు. జువ్వలదిన్నె వంటి చోట్ల కులాల మధ్య చిచ్చులు పెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఐదేళ్ల పాలనలో మత్స్యకారులకు ఏం చేశారో దమ్ముంటే చర్చకు రావాలని జగన్‌కు సవాల్ విసిరారు. మత్స్యకారులకు ఏ మేలు జరిగినా అది తెలుగుదేశం, కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమైందని కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

## ఒమర్ అబ్దుల్లాకు బీజేపీ షాక్..
## రూ.100 కోట్ల పరువు నష్టం నోటీసు!

మొదటి పేజి తరువాయి

అసలేం జరిగింది?

ఈ నెల 11న తన నాయనమ్మ, 'మదర్-ఎ-మెహర్బాన్'గా పేరుగాంచిన బేగం అక్బర్ జహాన్ 26వ వర్ధంతి సందర్భంగా జరిగిన పార్టీ సమావేశంలో ఒమర్ అబ్దుల్లా బీజేపీపై సంచలన ఆరోపణలు చేశారు. తన నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సీ) ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు బీజేపీ కుట్ర చేస్తోందని అన్నారు. ఇందులో భాగంగా జమ్మూ డివిజన్‌కు చెందిన తమ పార్టీ ఎమ్మెల్యేను ఒక సీనియర్ బీజేపీ నేత సంప్రదించారని, పార్టీ మారితే రూ.20 కోట్ల నుంచి రూ.30 కోట్లు, మంత్రి పదవి, జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా ఇస్తామని ఆఫర్ చేశారని ఆరోపించారు. సుప్రీంకోర్టులో న్యాయవాదిగా పనిచేస్తున్న ఒక సీనియర్ బీజేపీ నేత ఈ వ్యవహారంలో కీలక పాత్ర పోషించారని కూడా ఆయన పేర్కొన్నారు.

నోటీసులో బీజేపీ డిమాండ్లు

ఒమర్ వ్యాఖ్యలతో తమ పార్టీ ప్రతిష్ఠకు తీవ్ర భంగం కలిగిందని బీజేపీ పేర్కొంది. జమ్మూకశ్మీర్ బీజేపీ అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు సత్ పాల్ శర్మ ఆదేశాల మేరకు అడ్వకేట్ పరిమోక్ష్ సేథ్ ద్వారా ఈ లీగల్ నోటీసును పంపింది. ఒమర్ చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, నిరాధారమైనవని, దురుద్దేశపూర్వకమైనవని నోటీసులో స్పష్టం చేసింది. ఎలాంటి ఆధారాలు లేకుండా కేవలం రాజకీయంగా దెబ్బతీసేందుకే ఈ వ్యాఖ్యలు చేశారని పేర్కొంది. ఈ నేపథ్యంలో ఒమర్ అబ్దుల్లా ఏడు రోజుల్లోగా ఈ ఆరోపణలను లిఖితపూర్వకంగా ఉపసంహరించుకోవాలని, బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేసింది. భవిష్యత్తులో ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేయవద్దని కూడా సూచించింది.

చర్యలకు సిద్ధమన్న బీజేపీ

గడువులోగా ఒమర్ స్పందించకపోతే రూ.100 కోట్ల నష్టపరిహారం కోరుతూ సివిల్ పరువు నష్టం దావా వేస్తామని బీజేపీ హెచ్చరించింది. దీంతోపాటు చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద క్రిమినల్ చర్యలు కూడా ప్రారంభిస్తామని నోటీసులో స్పష్టం చేసింది. ఈ ఆరోపణలను బీజేపీ మొదటి నుంచి ఖండిస్తోంది. రాజకీయంగా ప్రేరేపితమైన ఈ వ్యాఖ్యల వెనుక తమ పార్టీ ప్రతిష్ఠను దెబ్బతీసే కుట్ర ఉందని ఆ పార్టీ నేతలు విమర్శిస్తున్నారు. ఈ నోటీసుతో జమ్మూకశ్మీర్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. ఒమర్ అబ్దుల్లా దీనిపై ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది.

## షాబాద్ హత్యలపై
## హరీశ్ రావు సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజి తరువాయి

నల్లబాలు ట్విట్టర్‌లో ట్వీట్ చేస్తే పోలీసులు అతనిని జైలుకు తరలించారు. కానీ రేప్ చేసిన నిందితుడు రాజ్ కుమార్‌ను అరెస్ట్ చేయకుండా, అతడితో కూర్చొని పోలీసులు మందు తాగారు అని హరీశ్ రావు ఆరోపించారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన షాబాద్ మండలం దైవాలగూడ సామూహిక హత్యల కేసులో నిందితుడు రాజ్‌కుమార్ కోసం పోలీసుల గాలింపు కొనసాగుతోంది. ఆ హంతకుడి కోసం తెలుగు రాష్ట్రాలతో పాటు సరిహద్దు ప్రాంతాలలో పోలీసులు గాలింపులు చేపడుతున్నారు. ఈ విషయంలో ఎటువంటి పుకార్లు నమ్మవద్దని ఏదైనా ఉంటే తామే అధికారికంగా ప్రకటిస్తామని పోలీసులు ప్రకటించారు.

## పోలవరం, బనకచర్లపై పిటిషన్..
## తెలంగాణకు సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ

అమరావతి,: అంతర్రాష్ట్ర జల వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. పోలవరం ప్రాజెక్టు, కృష్ణా నదీ జలాల వినియోగం, బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్ అంశాలపై దాఖలైన పిటిషన్‌ను జస్టిస్ విక్రమ్‌నాథ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. ఈ కేసులో మొత్తం 15 మంది ప్రతివాదులు ఉన్నారని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపడుతున్న పనులపై తక్షణమే స్టే విధిస్తూ నోటీసులు జారీ చేయాలని కోర్టును తెలంగాణ తరఫు న్యాయవాది కోరారు. అయితే, తెలంగాణ దాఖలు చేసిన పిటిషన్‌లో తీవ్ర సాంకేతిక లోపాలు ఉన్నాయని ధర్మాసనం గుర్తించింది. వాటిని సరిచేసే వరకు విచారణ చేపట్టలేమని స్పష్టం చేసింది. ప్రాథమిక లోపాలు సరిదిద్దకముందే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేయడం గానీ, మధ్యంతర ఉత్తర్వులు (ఇంజెక్షన్/స్టే) ఇవ్వడం గానీ సాధ్యం కాదని సుప్రీంకోర్టు తేల్చిచెప్పింది. ముందుగా పిటిషన్‌లోని లోపాలను సవరించాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచించింది. ఆ తర్వాతే మిగిలిన అంశాలపై విచారణ చేపడతామని పేర్కొంది. అనంతరం కేసు విచారణను వాయిదా వేసింది.

## స్వలాభం కోసమే రాయలసీమ లిఫ్ట్ తాకట్టు..
## చంద్రబాబుపై సజ్జల ఫైర్



నెల్లూరు:రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టు నిర్లక్ష్యానికి గురవుతోందని ఆరోపిస్తూ వైఎస్సార్‌సీపీ టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో నెల్లూరులో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రాధాన్యాన్ని ప్రజలకు వివరించడంతో పాటు, దాని కోసం పోరాటాన్ని బలోపేతం చేయడానికే టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేశామని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాయలసీమ ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్వీర్యం చేసిందని ఆయన ఆరోపించారు. చంద్రబాబు తన స్వలాభం కోసం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును తెలంగాణకు తాకట్టు పెట్టారని విమర్శించారు. ఒక ఇరిగేషన్ ప్రాజెక్టును రెండు రాష్ట్రాల మధ్య రాజకీయ డీల్‌గా మార్చారని వ్యాఖ్యానించారు. రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టు నిలిపివేత వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని సజ్జల అన్నారు. గతంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశంపై చేసిన పోరాటం కంటే మరింత తీవ్రంగా ఈ అంశంపై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజలకు వాస్తవాలు తెలియజేస్తే చంద్రబాబు ప్రభుత్వ విధానాల అసలు స్వరూపం అర్థమవుతుందని ఆయన అన్నారు. రాయలసీమ అభివృద్ధి, ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రాధాన్యంపై మేధావులు, విద్యావంతుల మధ్య విస్తృత చర్చ జరగాలని సజ్జల రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

# చేనేత అభివృద్ధికి కృషి చేయండి. వరలక్ష్మి వెంకట స్వామి గౌడ్.



గట్టు (శివసూర్య )గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన కనికే వినయ్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాచర్ల మాజీ సర్పంచ్ వరలక్ష్మి వెంకటస్వామి గౌడ్ శాలువా పూలమాలతో సన్మానించారు.ఆయనతోపాటు వైస్ ప్రెసిడెంట్ కు అమాదాస్ సెక్రెటరీ డైరెక్టర్లకు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో గట్టు చేనేత సహకార సంఘం అధ్యక్షుడు దోమ ఈరన్న మాజీ చైర్మన్ గుండాకల్ శివప్ప మురళి కృష్ణ గౌడ్ లోకేష్ మౌలాలి గౌడ్ చాంద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి విశ్వకర్మ, మహిళలకు ఉచిత కుట్టు మిషన్ల పంపిణీ.



అయిజ: (శివసూర్య ) మహిళలకు ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం ద్వారా కుట్టు మిషన్లు పంపిణీ.జోగులాంబ గద్వాల జిల్లారాష్ట్ర కార్యవర్గ సభ్యులు .రామచంద్రారెడ్డి మాట్లాడుతూ,ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా అర్హులైన మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు అందజేసి ప్రధాని మోదీజీ 18 రకాల చేతి వృత్తుల వారికి ఉపాధి కల్పించే లక్ష్యంతో ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. వారి కుటుంబాల ఆదాయం పెంపే లక్ష్యంగా కేంద్రం ప్రభుత్వం ఈ పథకం అమలు చేస్తోంది, అని జోగులాంబ గద్వాల జిల్లా లో 6000 మంది నమోదు చేసుకున్నారు ఇప్పటికే 4500 మందికి లక్ష రూపాయలు లోన్ తీసుకొని చాలా మంది రీపేమెంట్ చేశారు. వారికి త్వరలో 2 లక్షల నుండి 3 లక్షల వరకు లోన్ ఇస్తారు అని అన్నారు ఈ సందర్భంగా లబ్ధిదారులు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు, కుటుంబ ఆర్థికాభివృద్ధికి తోడ్పడేందుకు ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు.ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ద్వారా సంప్రదాయ వృత్తిదారులకు నైపుణ్య శిక్షణ, ఆధునిక పరికరాల కొనుగోలుకు ఆర్థిక సహాయం, బ్యాంకు రుణ సౌకర్యం, డిజిటల్ లావాదేవీలకు ప్రోత్సాహకాలు వంటి పలు ప్రయోజనాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కిషాన్మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడికొండ భీమ్ సేన్ రావు అయిజ పట్టణ అధ్యక్షుడు తెలుగునర్సింహ,నాయకులు ప్రతీప్ స్వామి,కంపాటి భగత్ రెడ్డి,బెల్లంకొండ నాగరాజు,ఖుషీ,ప్రతిప్ శెట్టి, సి నరసింహ,శ్రీకాంత్,వర్మచారి మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణ కార్యక్రమం లో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్.



అయిజ (శివసూర్య ) జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా, 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయిజ పట్టణంలోని భరత్ నగర్ కాలనీలో ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో అయిజ మున్సిపాలిటీ చైర్మన్ సీఎం సురేష్ పాల్గొని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ సీఎం సురేష్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమాన్ని ప్రతి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని తమ పిల్లలకు తప్పనిసరిగా ఆల్బెండాజోల్ మాత్ర వేయించాలని కోరారు. చిన్నారుల ఆరోగ్యమే కుటుంబం, సమాజం, దేశ భవిష్యత్తుకు పునాదని, నులిపురుగుల నివారణతో రక్తహీనత, పోషకాహార లోపం, ఎదుగుదల సమస్యలను నివారించవచ్చని అన్నారు.జులై 13న మాత్రలు తీసుకోలేని పిల్లలకు జులై 20న నిర్వహించే మాప్-అప్ డేలో మాత్రలు అందజేస్తామని వైద్యాధికారులు తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రజాక్, డాక్టర్ కృష్ణ,వైద్యులు డా. కిరణ్, డా. తరుణ్, ఎంపీహెచ్ఈఓ ఒబులేష్, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన పాలకవర్గానికి ఎన్నిక ధృవీకరణ పత్రాల అందజేత.



అయిజ (శివసూర్య )అయిజ చేనేత సహకార సంఘం ఎన్నికల్లో ఘన విజయం సాధించిన నూతన పాలకవర్గ సభ్యులకు ఎన్నిక ధృవీకరణ పత్రాలను మహబూబ్‌నగర్ అసిస్టెంట్ సబ్ రిజిస్ట్రార్ మరియు అయిజ చేనేత సహకార సంఘ ఎన్నికల అధికారి శ్రీ వీరభద్రుడు అందజేశారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు డాన్ వీరన్న, ఉపాధ్యక్షుడు షర్ఫుద్దీన్, కార్యదర్శి (సెక్రెటరీ) పసలాది బసవరాజు, కోశాధికారి కస వెంకటేష్, డైరెక్టర్లు కర్రె రాజశేఖర్, కే.కొండ, అబ్దుల్ రియాజ్, శైలజ మరియు మద్రాస్ లక్ష్మి లను ఆయన అభినందించారు. సభ్యుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ సంఘ అభివృద్ధి, చేనేత కార్మికుల సంక్షేమం కోసం అంకితభావంతో పనిచేయాలని సూచించారు.ధృవీకరణ పత్రాలు అందుకున్న విజేతలు ఎన్నికల ప్రక్రియను నిష్పాక్షికంగా, పారదర్శకంగా నిర్వహించిన ఎన్నికల అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. సంఘ అభివృద్ధికి అందరి సహకారంతో కృషి చేస్తామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ సత్యనారాయణ పాల్గొన్నారు.

## పాతపట్నం టిడిపి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడిన

శాసనసభ్యులు :మామిడి గోవిందరావు

---వైసీపీ నేతలకు మనుషుల ప్రాణాలంటే లెక్కలేదు

--కాశీబుగ్గ రోడ్డు ప్రమాద ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలి

--- చట్టం ముందు అందరూ సమానమే




మెళియాపుట్టి, శివ సూర్య జూలై 13: పాతపట్నం టిడిపి కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..., కాశీబుగ్గలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటన అత్యంత బాధాకరమని, ఒక అమాయకుడు ప్రాణాలు కోల్పోయిన తర్వాత కూడా వైసిపి నాయకులు నిజాలను దాచిపెట్టే ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.ఈ ఘటనలో బడుగు,బలహీన వర్గానికి చెందిన దానయ్య ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని, బాధిత కుటుంబానికి న్యాయం జరగడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. ప్రమాదానికి కారణమైన వ్యక్తి ఎవరైనా సరే చట్టం ముందు అందరూ సమానమేనని, మాజీ మంత్రి కుటుంబ సభ్యుడైనా, సాధారణ పౌరుడైనా ఒకే న్యాయ ప్రమాణాలు అమలుకావాలని స్పష్టం చేశారు.ప్రమాదం జరిగిన తర్వాత నిజాలను దాచిపెట్టడం, దర్యాప్తును తప్పుదోవ పట్టించడం, సాక్ష్యాలను ప్రభావితం చేయడం వంటి ఆరోపణలు నిజమైతే అవి క్షమించరాని నేరమని అన్నారు. కేసును సీసీటీవీ దృశ్యాలు, సాంకేతిక ఆధారాలు, శాస్త్రీయ సాక్ష్యాల ఆధారంగా పారదర్శకంగా విచారించి, బాధ్యులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.బాధిత కుటుంబ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని, కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలవాలని కోరారు. ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల కుటుంబ సభ్యులు కూడా చట్టానికి అతీతులు కారనే సందేశం ఈ కేసు ద్వారా సమాజానికి వెళ్లాలని అన్నారు.ఈ ప్రభుత్వం వ్యక్తులను కాదు, ఆధారాలను చూస్తుందని, హోదాలను కాదు, చట్టాన్ని అమలు చేస్తుందని పేర్కొంటూ, దర్యాప్తును ప్రభావితం చేసిన వారు ఎవరైనా వారిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మీడియా ముఖంగా తెలియజేశారు.త్వరితగతిన విచారణ పూర్తి చేసి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మీడియా సమావేశంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## సామాజిక ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ నిర్వహించిన

శాసనసభ్యులు మామిడి గోవిందరావు

---రోగులకు మెరుగైన వైద్య సేవలే కూటమి ప్రభుత్వ లక్ష్యం

---ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

--- ఆసుపత్రి వైద్య సిబ్బందికి ఎమ్మెల్యే ఎంజీఆర్ ఆదేశం

---వైద్యులు ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే







మెళియాపుట్టి, శివ సూర్య జులై 13: ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిని శాసనసభ్యులు మామిడి గోవిందరావు సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు, వైద్యులు, సిబ్బంది హాజరు, అవసరమైన మందుల లభ్యత, వైద్య పరికరాలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో నేరుగా మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..., ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగిని ఆప్యాయంగా పలకరించి, సకాలంలో మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు, సిబ్బందికి సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకు మరింత విశ్వాసం పెరిగేలా సేవలు అందించాలన్నారు. ఆసుపత్రిలో మందుల కొరత, సిబ్బంది లోపం లేదా ఇతర సమస్యలు ఉంటే వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు.

## రైతులకు రైతు సేవ కేంద్రాల ద్వారా ఎరువులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్




మెళియాపుట్టి, శివ సూర్య జులై 13: పాతపట్నం మండలం పెద్దసీది రైతు సేవా కేంద్రంలో సోమవారం రైతులకు ఎరువులు పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు పాల్గొని రైతులకు యూరియా, డి.ఎ.పి ఎరువులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..., ఖరీఫ్ సీజన్ లో రైతులకు అవసరమైన ఎరువులు



ఎలాంటి కొరత లేకుండా సకాలంలో అందేలా రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందన్నారు.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,వ్యవసాయ శాఖ అధికారులు ఎరువుల పంపిణీని పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, రైతు సేవా కేంద్రం సిబ్బంది,ఎన్డీఏ కూటమి నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ నిధులతో బి టి రోడ్లు ప్రారంభించిన

శాసనసభ్యులు మామిడి గోవిందరావు

70 లక్షల రూపాయల నిధులతో మంజూరు చేసిన ఎమ్మెల్యే

మాకివలస నుండి గంగు రామన్నగూడ వరకు బిటి రోడ్డు

గిరిజన ప్రాంతాలకు ఎన్నడూ లేని రహదారి సౌకర్యాలు

కూటమి ప్రభుత్వ సహకారంతో అభివృద్ధికి కొత్త దిశ చూపుతున్న ఎమ్మెల్యే



మెళియాపుట్టి, శివ సూర్య జులై 13: పాతపట్నం శాసనసభ్యులు అసెంబ్లీ ప్రివిలేజ్ కమిటీ మెంబర్ మామిడి గోవిందరావు సోమవారం 70 లక్షల రూపాయల బిటి రోడ్లు ను ప్రారంభించారు. పాతపట్నం మండలం మాకివలస నుంచి గంగురామన్నగూడ వరకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ



పథకం ద్వారా 70.00 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ రహదారి ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం అందించడంతోపాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులు సులభంగా మార్కెట్లకు తరలించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పన రాష్ట్ర ప్రభుత్వం ప్రధాన లక్ష్యమని,గ్రామీణ ప్రాంతాల్లో రహదారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. నియోజకవర్గం అభివృద్ధి తన ధ్యేయమని, ప్రజలకు మరింత చేరువు గా మెరుగైన సేవలు అందించే దిశగా నిరంతరం కృషి సాగిస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధికారులు,ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిత్యవసర వస్తువులు పంపిణీ చేసిన వైయస్సార్




మెళియాపుట్టి, శివ సూర్య జులై 13: మెళియాపుట్టి మండల కేంద్రంలో పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదర్శంగా తెలుగుదేశం సీనియర్ నాయకుడు ఎరుసు శ్రీనివాసరెడ్డి నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఎరుసు అప్పారావు, అమ్మాయమ్మ ట్రస్ట్ ద్వారా 16 మంది పేద కుటుంబాలకి మూడో విడతగా నెల రోజులకు సరిపోయిన నిత్యవసర సరుకులు (5 కే జీ ల బియ్యం, కూరగాయలు, ఉల్లిపాయలు బంగాళదుంపలు) ఒక ప్యాకేజ్ ని గ్రామానికి చెందిన తెలుగుదేశం నాయకులు మాడుగుల రమణయ్య, ఎక్స్ ఎంపీటీసీ దుక్క గాంధీ రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎరుసు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రతి నెల 13 తారీఖున గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ అండ్ టి మేనేజర్ మారం రాజేశ్వరరావు, మాడుగుల బుచ్చిరాజు, ఎరుసు కృష్ణారెడ్డి, బోర ఏకాంబరం, బస్వవ రమణమూర్తి, గ్రామస్తులు పాల్గొన్నారు.

## భవిష్యత్ తరాలను తీర్చిదిద్దే గురువులకే అన్యాయమా?



మంత్రాలయం,శివసూర్య, జూలై 13:విద్యార్థులకు మంచి విద్యాబుద్ధులు నేర్పించే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించకుండా నాణ్యమైన విద్య ఎలా సాధ్యమని ౹ఖు మంత్రాలయం మండల అధ్యక్షులు చిన్న తిమ్మన్న, ప్రధాన కార్యదర్శి వీరేష్ ప్రశ్నించారు. ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేస్తామని తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఉపాధ్యాయుల సుదీర్ఘకాల డిమాండ్లు నెరవేర్చాలని డిమాండ్ చేశారు.

### ప్రధాన డిమాండ్లు:

1. 12ని వెంటనే అమలు చేయాలి2. పెండింగ్ 5 ణాలు విడుదల చేయాలి 3. 30 వేల కోట్లకు పైగాపెండింగ్ బకాయిలు మంజూరు చేయాలి4. ౹జు పరీక్షను రద్దు చేయాలిఈ ఆర్థికపరమైన డిమాండ్ల సాధన కోసం ఈనెల 14వ తారీఖున కర్నూలులో ఖీౠ౹ఖు ఆధ్వర్యంలో చేపట్టే పికెటింగ్ ర్యాలీని మండలంలోని ఉపాధ్యాయ, ఉపాధ్యాయినీలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర కార్యదర్శి ప్రసన్నరాజు, మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిలర్లు ఏరి స్వామి, రామచంద్ర, సీనియర్ నాయకులు సులేమాన్, శ్రీనివాసులు, వీరేశ్, రామకృష్ణారెడ్డి, ప్రభాకర్, లక్ష్మన్న, రామకృష్ణ, జాకీర్, రఘురాం, రవి తదితరులు పాల్గొన్నారు.

## జేష్ట మాస ఆరుద్ర సోమవారం వేడుకలు.. రామలింగేశ్వరుడికి అభిషేకాలు



మంత్రాలయం, శివసూర్య, జూలై 13:మంత్రాలయంలో జేష్ట మాసంలో ఆరుద్ర నక్షత్రం సోమవారం కలిసిరావడం అత్యంత విశేషమైన రోజు. ఈ పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రాలయం పాత ఊరిలోని శ్రీరాముడు ప్రతిష్టించిన ప్రసిద్ధ రామలింగేశ్వరుడి ఆలయంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కన్నులపండుగగా జరిగాయి.ఆలయ అర్చకులు రుద్రయ్య, సిద్దయ్య స్వామి ఆధ్వర్యంలో ఉదయం నుంచే స్వామివారికి తుంగభద్ర నది పవిత్ర జలాలతో జలాభిషేకం నిర్వహించారు. అనంతరం రుద్రాభిషేకం, పంచామృత అభిషేకాలు చేశారు. స్వామివారిని మారేడు దళాలు, గంధంతో ప్రత్యేకంగా అలంకరించారు. 108 బిల్వ పత్రాలతో శివాష్టోత్తర శతనామ పారాయణం చేసి నైవేద్యాలు సమర్పించారు. చివరగా మహా మంగళహారతి ఇచ్చారు.జేష్ట మాస ఆరుద్ర సోమవారం రోజున శివుడిని పూజిస్తే సకల పాపాలు తొలగి, కోరిన కోర్కెలు నెరవేరుతాయని ఆలయ అర్చకులు భక్తులకు వివరించారు. ఈ విశిష్టతను తెలుసుకున్న భక్తులు ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు.

## ఓటు హక్కు కాలరాస్తున్నారా? గడువు పొడిగించాలని ఆందోళన



మంత్రాలయం,శివసూర్య, జూలై 13:జాతీయ ఎన్నికల కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర ప్రక్రియ గడువును 3 నెలలు పొడిగించాలని మంత్రాలయం పట్టణ సమితి డిమాండ్ చేసింది.భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నేడు జూ× మంత్రాలయం పట్టణ సమితి కార్యదర్శి ఎం. రాజు, సహాయ కార్యదర్శులు జి. మణికంఠ, డి. కేశవ్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మార్వో కె. రమాదేవి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ా×= ప్రక్రియకు ఈనెల 14వ తేదీతో గడువు ముగుస్తుందని తెలిపారు. చాలా చోట్ల బి.ఎల్.ఓ లు అధికార రాజకీయ పార్టీల కనుసన్నల్లో పనిచేస్తున్నారని, ఇంకా జీవించి ఉన్న చాలామంది ఓటర్లు జాబితాలో నమోదు కాలేదని ఆరోపించారు.ప్రతి అర్హుడైన ఓటరుకు ఓటు హక్కు కల్పించేందుకు ఈ సమగ్ర ప్రక్రియ గడువును కనీసం 3 నెలలు పొడిగించాలని కోరారు. లేనిపక్షంలో అనేకమంది ఓటు హక్కు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు జి. నవీన్ కుమార్, బి. రాము తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహం, మద్యం, సైబర్ మోసం.. జాగ్రత్త పాఠశాలలో పోలీసుల ప్రత్యేక తరగతి



మంత్రాలయం,శివసూర్య,జూలై 13:మంత్రాలయం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మాధవరం ఎస్సై వై. విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మంత్రాలయం మండలం రాచుమర్రి ఆంధ్రప్రదేశ్ మోడల్ పాఠశాలలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పిల్లలు, మహిళలపై జరిగే నేరాలు, ఆటపట్టింపుల గురించి వివరించారు. వీటికి ఉన్న శిక్షల గురించి తెలియజేశారు.బాల్య వివాహాలు చేయరాదని స్పష్టం చేశారు. ఒకవేళ చేస్తే బాల్య వివాహాల నిషేధ చట్టం కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చెప్పారు. మైనర్లు వాహనాలు నడపరాదని, మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్ష, జరిమానా విధిస్తామని తెలిపారు. ఆటోలలో నిర్ణీత సంఖ్యకు మించి ప్రయాణించరాదని సూచించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కంప్యూటర్, మొబైల్ ద్వారా జరిగే మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని విద్యార్థులకు సూచనలు చేశారు.

## మంత్రాలయంలో ఎంపీ నాగరాజు, నటుడు శాంతి కుమార్ పూజలు



మంత్రాలయం,శివసూర్య, జూలై 13:కర్నూలు పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజు కుటుంబ సమేతంగా మంత్రాలయం వచ్చారు. ముందుగా గ్రామ దేవత శ్రీ మాంచాలమ్మ దేవిని దర్శించుకుని విశేష కుంకుమార్చన,



మంగళహారతులు సమర్పించారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.అదేవిధంగా ప్రసిద్ధ హాస్య నటులు శాంతి కుమార్ కూడా కుటుంబంతో కలిసి వచ్చారు. వారు కూడా ముందు మాంచాలమ్మ దేవిని, ఆ తర్వాత రాఘవేంద్ర స్వామిని దర్శించుకున్నారు. వీరిద్దరూ వేర్వేరు సమయాలలో దర్శనం చేసుకున్నారు.వీరికి శ్రీమఠం ప్రజా సంబంధాల అధికారి ఐ.పి. నరసింహమూర్తి, సహాయ ప్రజా సంబంధాల అధికారులు వ్యాసరాజస్వామి, రాఘవేంద్రరావు తదితరులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు.కర్నూలు ఎంపీ వెంట మంత్రాలయం వృత్త పరిశీలకులు దస్తగిరి బాబు, ప్రోటోకాల్ సిబ్బంది రంగస్వామి తదితరులు ఉన్నారు. జబర్దస్త్ హాస్య నటుడు శాంతి కుమార్ ను చూసిన భక్తులు సెల్ఫీలు తీసుకునేందుకు ఆసక్తి చూపారు.

## ఉపముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేద్దాం.సంకాపురం రాముడు.



అయిజ (శివసూర్య )అలంపూర్ తాలూకా జులేకల్ వద్ద భారీ బహిరంగసభ జయప్రదం చేద్దాం.మంగళవారం రోజు అలంపూర్ నియోజకవర్గంలోని మేడికొండ, పచ్చర్ల ,జులకల్,పుల్లూర్ గ్రామాలలో విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగారాష్ట్ర ఉపముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క, అలంపూర్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ సంపత్ కుమార్, నాగర్ కర్నూల్ ఎంపి మల్లు రవి, విచ్చేస్తున్నారు. కావున, అయిజ మండలం లోని అన్ని స్థాయిలలో చైర్మన్లు మాజీ ఎంపీపీలు, మాజీ జడ్పీటీసీలు,సర్పంచులు ఉప సర్పంచ్లు, సింగిల్ విండో డైరెక్టర్లు ,మున్సిపల్ కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, వార్డు సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, రైతులు , యూత్ సభ్యులు,అభిమానులు రేపు ఉదయం 9:00 గంటలకు అయిజ పార్టీ ఆఫీస్ దగ్గరకు రావాలని, సంకాపురం రాముడు కోరారు.

## మంత్రిని సన్మానించినయూత్ లీడర్ లక్ష్మణ్.



గద్వాల (శివసూర్య )జోగులాంబ గద్వాల్ జిల్లాలోని ధరూర్ మండల కేంద్రంలో కొత్త రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, మంత్రులు జూపల్లి కృష్ణారావు. అనంతరం రోడ్ల భవనాలు సినీ ఫోటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు గౌ"శ్రీ.కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి గారిని శాలువాతో సన్మానం చేసిన, గద్వాల యూత్ కాంగ్రెస్ అసెంబ్లి వైస్ ప్రెసిడెంట్ మాచర్ల లక్ష్మణ్.

## ఆపదలో ఉన్నవారికి ప్రభుత్వమే భరోసా"

### సీఎం సహాయనిధి ద్వారా రూ.7 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు!

బాపట్ల జిల్లా వేమూరు, జూలై 13 రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తోంది. పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారకూడదనే ఉద్దేశంతో 'ముఖ్యమంత్రి సహాయనిధి' ద్వారా అందిస్తున్న ఆర్థిక భరోసా ఎంతోమందికి వరంగా మారుతోంది. ఈ క్రమంలో, భట్టిప్రోలు మండలంలోని 5 బాధిత కుటుంబాలకు రూ.7,03,418 విలువైన చెక్కులను వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనంద బాబు సోమవారం స్వయంగా అందజేశారు. వివిధ రకాల అనారోగ్య సమస్యలతో ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొంది, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న వారిని గుర్తించి, ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు ప్రత్యేక చొరవ తీసుకున్నారు. వారి వైద్య బిల్లులను కార్యాలయానికి పంపించి, ప్రభుత్వ అనుమతి వచ్చేలా కృషి చేశారు. ఈ క్రమంలో భట్టిప్రోలు, కోనేటిపురం, వెల్లటూరు, పెదలంక గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ప్రభుత్వం ఆ మొత్తాన్ని మంజూరు చేసింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నక్కా ఆనంద బాబు మాట్లాడుతూ, "సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోంది. చికిత్స కోసం ప్రజలు అప్పులపాలు కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమాలు వేగవంతం చేశాం. వేమూరు నియోజకవర్గంలో ప్రతి అర్హుడికీ పథకాలు అందేలా నా వంతు కృషి చేస్తున్నాను," అని ఉద్ఘాటించారు. తమకు ఆపదలో ఉన్నప్పుడు ఎమ్మెల్యే చూపిన చొరవను లబ్ధిదారులు గుర్తుచేసుకున్నారు. చెక్కులు అందుకున్న కుటుంబ సభ్యులు, తమ వైద్యానికి అయిన ఖర్చులో సింహభాగం ప్రభుత్వం భరించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ప్రజల సమస్యల పట్ల ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే స్పందిస్తున్న తీరు వేమూరు నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది. ప్రతి చిన్న సమస్యను కూడా పరిష్కరించేలా యంత్రాంగం పనిచేయడం, అర్హులైన లబ్ధిదారులకు పథకాలు చేరవేయడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## వెంకటపాలెంలో వైభవంగా జగన్నాథ రథయాత్ర": 16న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాక!

### అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలి": క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ సాయికాంత్ వర్మ, ఎస్పీ వకుల్ జిందాల్!

గుంటూరు జిల్లా జూలై 13 తుళ్ళూరు మండలం వెంకటపాలెం తిరుమల తిరుపతి దేవస్థానంకు చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ఈ నెల 16వ తేదీన జగన్నాథ్ రథ యాత్ర నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొననున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి హాజరుకానున్న దృష్ట్యా పోలీస్ సూపరింటెండెంట్ వకుల్ జిందాల్ తో కలిసి జిల్లా కలెక్టర్ సి.యం.సాయికాంత్ వర్మ సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. పారిశుధ్య పనులలో లోపాలు లేకుండా చూడాలని ఎం.టి.ఎం.సి కమిషనర్ ను ఆదేశించారు. అన్ని ఏర్పాట్లు పక్కాగా చేయాలని స్పష్టం చేశారు. వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించారు. వాహన పార్కింగ్, బందోబస్తు ఏర్పాట్లు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.డి.ఎ అదనపు కమిషనర్ కార్తీక్, రెవిన్యూ డివిజనల్ అధికారి కె.శ్రీనివాస రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వి.జ్యోతి బసు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె విజయ లక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి బి.వి. నాగ సాయి కుమార్, డి.ఆర్.డి.ఏ ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయ లక్ష్మి, జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ వి.శంకర్, అదనపు ఎస్పీ రవి కుమార్, జిల్లా పౌర సరఫరాల అధికారి పి.కోమలి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## కోడి వ్యర్థాలతో పెంచుతున్న క్యాట్ ఫిష్, ఇతర చేపలను పెంపకం చేస్తున్న వ్యక్తుల పైన అధికారులు చర్యలు తీసుకోవాలి.

### పల్నాడు జిల్లా డీఆర్వ కు వినతిపత్రం అందజేసిన నాయకులు.

నరసరావుపేట జులై 13 ప్రజా ఆరోగ్యాలను కాపాడవలసిన అధికారులు చోద్యం చూసే పరిస్థితి నెలకొని ఉందని, భారత ప్రభుత్వం నిషేధించిన 'క్యాట్ ఫిష్' పెంపకం చిలకలూరిపేట మండలంలోని బొప్పూడి శివార్లలో వ్యవసాయ భూములను తవ్వేసి సుమారు 8 భారీ చెరువులు ఏర్పాటు చేసి యధేచ్ఛగా ప్రమాదకరమైన క్యాట్ ఫిష్లను పెంచుతూన్నారు. అదేవిధంగా వినుకొండ పరిసర ప్రాంతాలతో పాటు మరి కొన్ని నియోజకవర్గాల్లో ఇదేవిధంగా జరుగుతుందని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా సోమవారం పల్నాడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో డిఆర్వో కె. అద్దెయ్య నాయకులు వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్యాట్ ఫిష్ కు మేతగా కుళ్ళిన కోళ్లు, వ్యర్థాలు, జంతు కళేబరాలు పెడుతున్నారు.ఈ క్యాట్ ఫిష్ పెంపకం వల్ల జరిగే అనర్థాలను గుర్తించిన భారత ప్రభుత్వం దీనిపై ఎప్పుడో ఉక్కుపాదం మోపిందన్నారు. ఈ చేపలను తింటే మనుషులకు జీర్ణవ్యవస్థ పూర్తిగా నాశనమై, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధుల బారిన పడే ప్రమాదమని ఆరోగ్యశాఖ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇతర చేపలకు కూడా ఇదే విధమైన ఆహారం పెడుతున్నారు. సంబంధిత శాఖ అధికారులు దృష్టి సారించి దీని వెనుకాల ఎవరున్నారో తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనధికారికంగా తవ్విన చెరువులను పూడ్చివేసి ప్రజల ఆరోగ్యాలను అధికారులు కాపాడాలన్నారు. పల్నాడు జిల్లా మత్స్యశాఖ జెడి ప్రసాద్ కు డీఆర్వ ఆదేశాలు జారీ చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కారం అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య(సిపిఐ)గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. పల్నాడు జిల్లా అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, జిల్లా కమిటీ సభ్యులు బి. రాంబాబు నాయక్ తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## వివేకనంద ఆశ్రమ వాసులకు ఏ ఎన్ బీచ్ హాస్పిటల్లో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ జహీర్ అహ్మద్

విశాఖపట్నం, జులై 13, : శ్రీ స్వామి వివేకానంద ఆశ్రమంలో ఆశ్రయం పొందుతున్న ఆశ్రమ వాసులకు అనారోగ్యంతో బాధపడుతున్న ఆశ్రమ వాసులకు ఏ .ఎన్ . బీచ్ హాస్పిటల్ డాక్టర్ జహీర్ అహ్మద్ వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందించారు. ప్రతి 3 నెలలకు ఒకసారి వృద్ధుల బాగోగులు, ఉచితంగా వైద్య పరీక్షలు , ఉచితంగా మందులను అందిస్తూ అన్ని రకాలుగా ఎన్నో సేవలు అందిస్తున్న డాక్టర్ కి సంస్థ అధ్యక్షులు అప్పారావు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సేవా కార్యక్రమంలో సంస్థకు పలు రకాలుగా సేవలు అందిస్తున్న రౌండ్ టేబుల్ సంస్థ మాజీ చైర్మన్ మక్సుద్ అహ్మద్ కూడా పాల్గొన్నారు.

## ఎంబిబిఎస్ సీట్లు కేటాయింపు పై జిల్లా కలెక్టర్ హర్ష వ్యక్తం.

: పిడుగురాళ్ల మెడికల్ కళాశాలకు 100 ఎంబిబిఎస్ సీట్ల కేటాయింపు పై హర్షం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరం నుండి పిడుగురాళ్ల మెడికల్ కళాశాలకు 100 సీట్లు భర్తీ చెయ్యాలని నేషనల్ మెడికల్ కమిషన ఆమోదం తెలుపుతూ సోమవారం జీవో జారీ చెయ్యటం జరిగిందని దీని ద్వారా జిల్లాలో వైద్య విద్యాభివృద్ధికి ఇది మరో కీలక మైలురాయిగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.నేషనల్ మెడికల్ కమిషన్ నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ప్రభుత్వ వైద్య కళాశాల అభివృద్ధి కోసం ప్రభుత్వం మరియు జిల్లా యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. కళాశాల భవన నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించడం, అనుబంధ బోధనా ఆసుపత్రిలో వైద్య సేవలను బలోపేతం చేయడం, అవసరమైన మౌలిక సదుపాయాల కల్పన, అధ్యాపకుల నియామకం, ఆధునిక వైద్య పరికరాల ఏర్పాటు, బోధనా ప్రమాణాల మెరుగుదల వంటి అంశాలపై నిరంతరం సమీక్షలు నిర్వహిస్తూ ఎన్ఎంసీ మార్గదర్శకాల అమలుకు కృషి చేశామని తెలిపారు. ఈ సమిష్టి కృషి ఫలితంగానే పిడుగురాళ్ల ప్రభుత్వ వైద్య కళాశాలకు 100 ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపునకు ఎన్ఎంసీ ఆమోదం లభించిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఇది పల్నాడు జిల్లాకు గర్వకారణమని, వైద్య విద్యారంగంలో జిల్లా మరింత ముందుకు సాగేందుకు ఈ నిర్ణయం దోహదపడుతుందని అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలకు అనుబంధంగా ఉన్న బోధనా ఆసుపత్రిలో విద్యార్థులకు విస్తృత క్లినికల్ శిక్షణ అందించేందుకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. నాణ్యమైన వైద్య విద్యతో పాటు ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో కృషి కొనసాగిస్తాయని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు

పట్టణంలో ప్రసిద్ధిగాంచిన కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో సోమవారం ఉదయం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్న భక్తులకు ఎంపీటీ రోడ్డు పలమనేరు ఆటోమొబైల్స్ వారైనా పృద్వి వారిచే ప్రసాద వితరణ చేయడం జరిగిందని శివాలయ చైర్మన్ మురళీకృష్ణ, డైరెక్టర్లు సుజాత, ఎన్టీఆర్ ప్రసాద్, వారు తెలిపారు. ఈ సందర్భంగా చైర్మన్ మురళి కృష్ణ మాట్లాడుతూ... ఆరుద్ర నక్షత్రం సందర్భంగా శివాలయంలో స్వామివారికి విశేషమైన అలంకరణ తో స్వామి వారిని భక్తులు దర్శించుకోవడం జరిగిందన్నారు.

## ఉచిత కంటి పరీక్షా, కంటి పొర (శుక్లం) శస్త్రచికిత్స శిబిరానికి విశేష స్పందన

పలమనేరు జూలై 13 :పలమనేరు పట్టణంలోని శ్రీ సాయి బాలాజీ టవర్స్లో శంకర నేత్రాలయ చెన్నై, చిత్తూరు జిల్లా అంధత్వ నివారణ సంస్థ, మహతి ఫౌండేషన్, బైరెడ్డిపల్లె, అరవింద్ కృష్ణస్వామి -- శ్రీమతి జయ కృష్ణస్వామి ( యు ఎస్ ఏ ) వారి సహకారంతో నిర్వహిస్తున్న ఉచిత కంటి పరీక్షా మరియు కంటి పొర (శుక్లం) శస్త్రచికిత్స శిబిరం ప్రజల నుండి విశేష ఆదరణ పొందుతోంది.శిబిరం 4వ రోజు నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 90 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించగా, వారిలో 18 మంది కంటి పొర (శుక్లం) శస్త్రచికిత్సకు ఎంపికయ్యారు. అదనంగా, 7 మంది రోగులను మరింత ప్రత్యేక వైద్యం కోసం జెసీఓసీ (జేసీవో సి ), చెన్నైకు రిఫర్ చేశారు. ఇప్పటివరకు (మొత్తం): కంటి పరీక్షలు నిర్వహించిన డాక్టర్లు గజేంద్ర కుమార్ వర్మ, మేఘ, రంజిత్ కుమార్,కంటి పొర (శుక్లం) శస్త్రచికిత్సకు ఎంపికైన వారిని జెసీఓసీ, చెన్నైకు రిఫర్ చేసిన వారు అర్హులైన రోగులకు శంకర నేత్రాలయ మొబైల్ ఐ సర్జికల్ యూనిట్ ( ఎం ఈ ఎస్ యు ) ద్వారా ఉచిత కంటి పొర (శుక్లం) శస్త్రచికిత్స, ఉచిత ఐఓఎల్ ( ఐ ఓ ఎల్ ) లెన్స్, మందులు, నల్ల కళ్లద్దాలు అవసరమైన సేవలు పూర్తిగా ఉచితంగా అందించబడుతున్నాయి. శిబిరం కొనసాగుతున్నందున కంటి పొర (శుక్లం) సమస్యలతో బాధపడుతున్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉచిత పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో శాంతి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పం కోర్టుకు హాజరైన ఎమ్మెల్యే అమర్, తెలుగు తమ్ముళ్ళు వైకాపా హయాంలో 28 మందిపై అక్రమ కేసు బనాయింపు

### చనిపోయిన ముగ్గురు మినహా మిగిలిన వారు హాజరు

:వైకాపా హయాంలో బనాయించిన ఓ కేసుకు సంబంధించి కుప్పం అడిషినల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ రెడ్డితో పాటు కుప్పం తెలుగు తమ్ముళ్ళు సోమవారం హాజరయ్యారు. గత ప్రభుత్వంలో 2021 ఏడాది శాంతిపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద రైతుల శ్రేయస్సు కొరకు నిర్వహించిన ర్యాలీకి సంబంధించి అప్పటి చెంగుబల్ల వీఆర్వో రామిరెడ్డి ఫిర్యాదు మేరకు (క్రైమ్ నెం.191/2021) రాళ్ళ బుదుగూరు పోలీస్ స్టేషన్ లో 28 మందిపై అక్రమంగా కేసు నమోదైంది. ఇందులో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గుంపులు గుంపులుగా అక్రమ సమూహముగా ఏర్పడి అకస్మాత్తుగా రోడ్డు పైన బైఠాయించి ప్రభుత్వం రైతులకు అన్యాయం చేస్తున్నదని నినాదాలు చేస్తూ వాహనాలను రోడ్డుకు ఇరువైపులా ఆపివేసి జాతీయ రహదారిని దిగ్బంధించారని ఫిర్యాదు చేయడం జరిగింది. అదేవిధంగా ఎటువంటి ముందస్తు అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహించి రోడ్డుపై వాహనములను ఆపి ప్రజా రవాణాకు ప్రజాశాంతికి భంగము కలిగించారని,దాంతోపాటు బలవంతంగా పండ్లు కూరగాయల దుకాణాలను మూయించి కరోనా నిబంధనలను ఉల్లంఘించి వ్యాధి వ్యాప్తి చెందే విధంగా ప్రవర్తించారని కేసు పెట్టడమైంది. ఈ కేసులో ఏ-1 గా ఎమ్మెల్యే అమరనాథ రెడ్డి ఉండగా, సీఎం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శిగా పనిచేసిన పీ. మనోహర్, ప్రస్తుత ఆర్టీసీ రిజినల్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు తో సహా 25 మంది మేజిస్ట్రేట్ ఎదుట హాజరయ్యారు. ఈ కేసులోని మరో ముగ్గురు మృతి చెందడంతో వారు మినహా మిగిలిన అందరూ కోర్టుకు హాజరుకావడం జరిగింది. ఈ నెల 17వ తేదికి కేసు వాయిదా వేస్తున్నట్లు జడ్జి పేర్కొన్నారు. దీంతో కుప్పం కోర్టు ఆవరణ పలమనేరు, కుప్పం నియోజకవర్గ తెలుగు తమ్ముళ్లతో సందడిగా కనిపించింది.

## ప్రజా సమస్యల పరిష్కారంలో జిల్లా ఉత్తమ అధికారిగా బి. సింగయ్య":

### జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ చేతుల మీదుగా సత్కారం!

పి జి ఆర్ ఎస్ లో అర్జీదారులు అందజేసిన ప్రజా సమస్యల పరిష్కారం లో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన జిల్లా ఉత్తమ అధికారి డిఆర్డీఏ పి డి. బి. సింగయ్య ను మెమెంటో శాలవ తో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్,వి. జాయింట్ కలెక్టర్ భావన వశిష్ట సత్కరించి అభినందించారు. సమస్యలు పరిష్కారం సమయంలో అధికారి ప్రవర్తన 91.75%, సక్రమమైన పద్ధతులు పాటించడం 94.85%, అర్జీదారునికి సరియైన సమాచారం ఇవ్వడం 95.88%, అధికారి సామర్థ్యం తదితర అంశాలలో జిల్లాలో స్థాయిలో మొదటి స్థానంలో ఉన్నారు.

## సూర్య ఘర్ ను సద్వినియోగం చేసుకోండి

## పేద వర్గాలకు అద్భుతమైన అవకాశం

### ప్రజలకు అవగాహన కల్పించండి

### కూటమి నాయకులకు సూచించిన

### గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్

గుంటూరు జులై 13 భారతదేశంలో మధ్యతరగతి, పేద కుటుంబాల కరెంట్ బిల్లుల భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన "పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ పిలుపునిచ్చారు. సోమవారం సాయంత్రం స్థానిక తూర్పు కార్యాలయంలో కూటమి నేతలతో ఎమ్మెల్యే నసీర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు కేంద్ర ప్రభుత్వం గురించి అర్హులైనక్కు అవగాహన కల్పించాలని సూచించారు ఈ పథకం ద్వారా దేశంలో ఇప్పటికే 44 లక్షలకు పైగా గృహాల్లో రూఫ్టాప్ సోలార్ సిస్టమ్స్ విజయవంతంగా ఏర్పాటైందన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ప్రతి నెలా 300 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ లభిస్తుందన్నారు.సోలార్ ప్యానెల్స్ తయారు చేసిన విద్యుత్వినియోగం కంటే ఎక్కువగా ఉంటే, ఆ మిగిలిన కరెంట్ను గ్రిడ్కు అమ్మి నెట్ మీటరింగ్ ద్వారా అదనపు ఆదాయం సంపాదించవచ్చని తెలిపారు. 3 కిలోవాట్ల వరకు సోలార్ సిస్టమ్ ఏర్పాటుకు గరిష్ఠంగా ?78 వేల వరకు ప్రత్యక్ష సబ్సిడీ అందిస్తోందని చెప్పారు. పూచీకత్తు లేని తక్కువ వడ్డీ రుణ సౌకర్యం అందుబాటులో ఉందన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. చివరి తేదీ.. మిస్ కాకండి కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సర్ కార్యక్రమం నేటితో ముగియనుందని, అర్హులైన ఓటర్లు మిస్ కావద్దని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. ఎన్యుపరేషన్ ఫారాలు అందించడంలో ఎలాంటి ఇబ్బందులు వచ్చినా తమ కార్యాలయాన్ని సంప్రదించవచ్చని చెప్పారు. కూటమి నాయకులు అందుబాటులో ఉండి సహకారం అందిస్తారని అన్నారు.

## రెసిడెన్షియల్ పాఠశాలలో నీటి సమస్యపై స్పందించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



ఏలూరు జిల్లా,చింతలపూడి ,జులై 13 యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించిన రోషన్ప్రజాజీవనం నకు ఆటంకం కలిగించే వారిపై చర్యలకు ఉపక్రమించాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే చింతలపూడి మండలం నాగిరెడ్డి గూడెం గ్రామంలోని ఏపీ రెసిడెన్షియల్ బాలికల ఉన్నత పాఠశాల లో నీటి సమస్య నెలకొందన్న సమాచారం తెలుసుకున్న చింతలపూడి శాసనసభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ తక్షణం స్పందించారు.లిగతంలో ఎన్నడూ లేని ఈ సమస్య ఎందుకు తలెత్తిందనే విషయంపై అధికారులతో మరియు స్థానిక నాయకులతో ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆరా తీశారు.కొంతమంది ఆకతాయిలు తరచూ నీటి సరఫరా చేసే గేటు వాల్స్ తమ ఇష్టానుసారంగా తిప్పుకొని రెసిడెన్షియల్ పాఠశాలకు వెళ్లాల్సిన నీటిని మళ్లించడం కారణంగా సమయపాలనలో వ్యత్యాసం రావడంతో నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదని అధికారులు ఎమ్మెల్యే కు వివరించారు.దాంతో స్థానిక శాసనసభ్యులు రోషన్ కుమార్ పోలీస్ అధికారులకు ఈ విషయంపై ఆ ప్రాంతంలో పర్యటించి, విచారణ జరిపి మరోసారి ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం కాకుండా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులు ఆదేశించారు. .మున్సిపల్ అధికారులు తక్షణం పాఠశాల విద్యార్థులకు నేటి సరఫరా లో ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాటు చేయాలని, సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆదేశించారు.

## కరెంట్ బిల్లులు ఆన్లైన్లోనే చెల్లించండి:- విద్యుత్ శాఖ ఏ.ఈ



కర్నూలు జిల్లా కౌతాళం మండలం జులై 13 విద్యుత్ బిల్లుల చెల్లింపులను పూర్తిగా డిజిటల్ విధానంలోకి తీసుకురావాలని ఏపీఎస్పీడీసీఎల్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు కౌతాళం విద్యుత్ శాఖ సహాయ ఇంజనీర్ (ఏఈ) నర్సన్న తెలిపారు. ఈ మేరకు మండల ప్రజలు విద్యుత్ బిల్లులను అధికారిక యాప్ లేదా వెబ్సైట్ ద్వారా ఆన్లైన్లోనే చెల్లించాలని ఆయన సూచించారు.ఇప్పటికే ఈఆర్వో కార్యాలయాల్లో ఆన్లైన్ చెల్లింపులకే ప్రాధాన్యం కల్పిస్తున్నామని, దశలవారీగా నగదు వసూళ్ల కేంద్రాలను మూసివేసే ప్రక్రియ చేపట్టనున్నట్లు తెలిపారు. వినియోగదారులు డిజిటల్ చెల్లింపుల ద్వారా సమయాన్ని ఆదా చేసుకోవడంతో పాటు, పారదర్శకమైన సేవలను పొందవచ్చన్నారు.విద్యుత్ వినియోగదారులు అధికారిక యాప్ లేదా వెబ్సైట్ను మాత్రమే ఉపయోగించి బిల్లులు చెల్లించాలని, ఇతర అనధికారిక యాప్లు లేదా వ్యక్తుల ద్వారా చెల్లింపులు చేయవద్దని ఏఈ నర్సన్న విజ్ఞప్తి చేశారు.

## కామవరపు కోట మండలం తడికలపూడి గ్రామంలో డెంగ్యూ వ్యతిరేక మహోత్సవాల కార్యక్రమం




ఏలూరు జిల్లా,తడికలపూడి ,జులై 13 ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవాలు కార్యక్రమంలో భాగంగా తనికెలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రమునందు డెంగ్యూ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం గ్రామంలో డెంగ్యూ ర్యాలీ పై సెంటర్ నందు డెంగ్యూ ప్రతిజ్ఞ నిర్వహించారు మన ఇంటి పరిసరాల చుట్టూ నీటి నిల్వలు ఉండకుండా ప్లాస్టిక్ డబ్బాలు ఖాళీ కుండలు మనం తాగి పడేసిన కాళీ కొబ్బరి చిప్పలలో మన ఇళ్ల చుట్టుపక్కల ఉన్న డ్రైనేజీలలో ఖాళీ టైర్స్ లో నీటి నిలబడి ఏర్పడితే వాటిలో దోమలు గుడ్లు పెట్టి అవి సంతాన ఉత్పత్తి చెందుతాయి అవి దోమలుగా ఏర్పడి మనుషులను కొట్టడం వలన మనిషి డెంగ్యూ మలేరియా లాంటి వ్యాధులు బారిన పడి అనారోగ్య పాలు అవుతాడు అందుకనే



ముందుగా మన ఇంటి పరీక్షలు పరిశుభ్రంగా ఉంచుకొని ఎలాంటి ఊరికి నీటి నిలువలు ఉండకుండా చూసుకోవాలి ఎప్పటికప్పుడు మన ఇంటి వద్ద ఉన్న నీటి కుండీలను పరిశుభ్రం చేసుకోవాలి మన చుట్టూ నీరు నిలువున్నచోట బీచింగు ఫినాయిల్ లాంటిది. చల్లుతూ ఉంటే దోమలు ఉండవు ఎవరికైనా జ్వరం వచ్చిన ఎమ్మటనే అశ్రద్ధ చేయకుండా దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లి రక్త పరీక్షలు లాంటివి చేయించుకోవాలి అని గ్రామంలో డెంగ్యూ వ్యాధిపై ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ రోజు తడికలపూడి గ్రామంలో ఈ కార్యక్రమంలో తడికలపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య అధికారిని సిహెచ్ వి ఎస్ సుమ డాక్టర్ ఎస్.కె బిబి జాన్ సబ్ యూనిట్ ఆఫీసర్ ప్రసాద్ ఏఎన్ఎంలు ఆశా వర్కర్లు ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది.

## జంగారెడ్డిగూడెం మండల పార్టీ సెక్రెటరీ బుస సత్యనారాయణ నీ పరామర్శించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి



ఏలూరు జిల్లా ,జంగారెడ్డిగూడెం ,జులై 13 (ఆర్టిఐ ఎక్స్ప్రెస్ న్యూస్ )జంగారెడ్డిగూడెం మండల పార్టీ సెక్రెటరీ బూస సత్యనారాయణ హార్ట్ ఆపరేషన్ చేయించుకుని గురువాయిగూడెంలో తన నివాసం దగ్గర విశ్రాంతి తీసుకుంటున్న సత్యనారాయణను పరామర్శించిన ఏలూరు జిల్లా టిడిపి అధ్యక్షులు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తో పాటు కూటమి నాయకులుపాల్గొనడం జరిగింది .

## కౌతాళంలో నీటి ఎద్దడి నివారణకు యుద్ధప్రాతిపదికన బోర్ల మరమ్మతులు.



కర్నూలు జిల్లా కౌతాళం మండలం జూలై 13 కౌతాళం మండలంలో పెరుగుతున్న నీటి తీవ్రత, భూగర్భ జలాల తగ్గుదల కారణంగా పలు గ్రామాల్లో తాగునీటి కొరత నెలకొన్న నేపథ్యంలో పంచాయతీ కార్యదర్శి, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టారు. గ్రామ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిలిచిపోయిన బోరు మోటార్లు, పైపులైన్లు, పంపు సెట్లను గుర్తించి యుద్ధప్రాతిపదికన మరమ్మత్తు పనులు నిర్వహిస్తున్నారు.సోమవారం కౌతాళం గ్రామంలో సాంకేతిక సిబ్బంది క్షేత్రస్థాయిలో పనిచేస్తూ బోరు మోటార్ను విప్పి అవసరమైన మరమ్మత్తులు చేపట్టారు. మండుతున్న ఎండలను లెక్కచేయకుండా సిబ్బంది నిరంతరం శ్రమిస్తూ తాగునీటి సరఫరా పునరుద్ధరణకు కృషి చేస్తున్నారు నీటి కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న వేళ, అధికార యంత్రాంగం సమన్వయంతో చేపడుతున్న ఈ చర్యలు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగిస్తున్నాయి.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, గ్రామాల్లో ఎక్కడైనా తాగునీటి సమస్య తలెత్తిన వెంటనే సమాచారం అందించాలని, అవసరమైన చోట అదనపు బోర్లు, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడతామని తెలిపారు. ప్రజల సహకారంతో నీటి వృథాను నివారించి, అందరికీ సమానంగా తాగునీరు అందేలా చర్యలు కొనసాగుతాయని వెల్లడించారు.

## దివంగత నాయకులు ఏలూరు మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి 62వ జయంతి సందర్భంగా సాన సతీష్ బాబు ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు జరిగినవి .



ఏలూరు జిల్లా ,ఏలూరు ,జులై 13)దివంగత నాయకులు ఏలూరు మాజీ ఎమ్మెల్యే బడేటి బుజ్జి 62వ జయంతి సందర్భంగా రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు ఉచిత నేత్ర వైద్య శిబిరంవందల మందికి ఉచిత నేత్ర పరీక్షలు అవసరమైన వారికి కళ్లజోళ్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు ఏలూరు శాసనసభ్యులు శ్రీ బడేటి రాధాకృష్ణయ్య చంటి పాల్గొనగా ఆర్గనైజర్ మార్గాని చంద్రకిరణ్, మెంబర్స్ రాజనాల సాయికిరణ్,పిలుపుమేరకు, మాజీ కార్పొరేటర్ మారం అను అన్న షేక్ జావీద్ అన్న,ఆర్.పి.ఐ అంబేద్కర్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మత్తే బాబి, పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులుతో కలిసి హాజరవడం జరిగింది,అనంతరం బడేటి బుజ్జి జయంతి పురస్కరించుకొని కేక్ కటింగ్ నిర్వహించారు.

## 1986 -1987 విద్యార్థులు విద్యార్థినీలు ఎస్ ఎస్ సి .బ్యాచ్ వారు అపూర్వ కలయకులు జరిగినవి



. ఏలూరు జిల్లా ,పెదపాడు ,జులై 13 (ఏలూరు జిల్లా పెదపాడు మండలం వసంతవాడ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1986-1987 సంవత్సరంలో ఎస్. ఎస్. సి . బ్యాచ్ పూర్వ విద్యార్థుల



ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమము వసంతవాడ గ్రామంలో జిల్లా పరిషత్ హై స్కూల్లో ఈ కార్యక్రమము జరిగినది. ఆ సంవత్సరంలో మాకు విద్యను అందించిన గురువులకు సన్మాన కార్యక్రమము ఒకరినొకరు పరిచయ కార్యక్రమం మరియు కుటుంబ సమేతంగా సన్మానాలు కార్యక్రమం చివరి దశలో డాన్స్ ఈవెంట్ ప్రోగ్రాలు జరుపుకోవడం జరిగినది .గొట్టేటి స్టాలిన్ అను నేను ఆ సంవత్సరం చదివిన బ్యాచిలు ఉండటం వలన ఈ కార్యక్రమమునకు కుటుంబ సమేతంగా హాజరవ్వడం జరిగినది.

## జలహారతి పథకం కింద కాలువలో ఉన్న పూడికను తీసి కాల్వపైన రోడు వేయండి.



కర్నూలు జిల్లా కౌతాల మండలం )కౌతలం,13/07/2026.గౌరవనీయ టిప్పు సుల్తాన్ గారికి కౌతలం మండలం.విషయం:2వ అడిషనల్ అదనపు కాలువ రోడ్డుకు మరమ్మతులు చేయాలని విజ్ఞప్తి.ఈ రోడ్డును పునఃసర్వే చేయాలని కౌతలం మండలంలోని హల్వి సెక్షన్లో (దేవదానం ఫార్మ్ నుండి హంపన్న ఫార్మ్ వరకు) 2వ పొడవున్న అదనపు కాలువ రోడ్డు ఉంది.ప్రస్తుతం, ఈ రోడ్డు గుంతలతో నిండిపోయి, ఎద్దుల బండ్లు, మోటార్బైక్లు మరియు ట్రాక్టర్లు వెళ్లడానికి వీలు లేకుండా పోయింది. వర్షాకాలం ప్రారంభమైనప్పుడు, ఈ రోడ్డుపై నీరు నిలిచిపోయి బురదమయంగా మారి, నడవడానికి వీలు లేకుండా పోతుంది. అందువల్ల, రైతులు తమ పొలం పనులలో ఎలాంటి ఆటంకాలు ఎదుర్కోకుండా ఉండేందుకు, ఈ రోడ్డుకు వీలైనంత త్వరగా మరమ్మతులు చేసి, కాలువలను ఏర్పాటు చేయాలని అక్కడ పొలాలు చేస్తే రైతులు విజ్ఞప్తి చేసారు మరో విషయం ఏమిటంటే, రోడ్డు వెంబడి పొలాలు ఉన్న రైతులు ఎటువంటి అసౌకర్యానికి గురికాకుండా ఉండేందుకు, వారి పొలాలను తిరిగి సర్వే చేయించి, కొలత రాళ్లను ఏర్పాటు చేయాలని మేము కోరుకుంటున్నాము. (ఈ రోడ్డు కొలతలు తీసుకోవడం అధికారుల బాధ్యత). అని రైతులు తెలిపారు ఈ రోడ్డు కారణంగా 2 ఎద్దులు మరణించాయి అని రైతులలు తెలియజేసారు అంజనయ్య,ఎం. వీరేష్, లింగన్న ,సుధాకర్

## జాతీయ తైక్వాండో పోటీల్లో కృష్ణవేణి స్కూల్ విద్యార్థికి స్వర్ణ పతకం





అనంతపురం/గుత్తి,జూలై 13 తమిళనాడు రాష్ట్రం సేలంలోని మహాత్మాగాంధీ ఇండోర్ స్టేడియంలో ఇటీవల (జూన్ 26 నుండి 28 వరకు) జరిగిన 14వ నేషనల్ ఓపెన్ తైక్వాండో ఛాంపియన్షిప్లో అనంతపురం జిల్లా పామిడికి చెందిన కృష్ణవేణి ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి అద్భుత ప్రతిభ కనబరిచాడు.తైక్వాండో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా,ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో,పాఠశాలలో 4వ తరగతి చదువుతున్న తలారి సత్యబ్రూస్లీ సబ్ జూనియర్ బాయ్స్ అండర్-16 కేజీల విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు.జాతీయ స్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థి సత్యబ్రూస్లీని పాఠశాల కరస్పాండెంట్ ఆర్. అనురాధ రెడ్డి,ఇన్ఛార్జ్ శశికళ ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా కరస్పాండెంట్ అనురాధ రెడ్డి మాట్లాడుతూ..పామిడి మండలంలోనే తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతో పాటు తైక్వాండో,యోగా,గేమ్స్ అండ్ స్పోర్ట్స్లో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు.పిల్లల సర్వతోముఖాభివృద్ధికి విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని ఆమె పేర్కొన్నారు.ఈ అభినందన కార్యక్రమంలో తైక్వాండో కోచ్ తులసిరామ్,పిఈటీ మల్లికార్జున,మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు రక్షకులా..భక్షకులా..!

--ఎలాంటి ఆధారాలు లేకుండా సహా ధరకాస్తుదారులపై నిషేధాలు

--రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు ఏక పక్ష విధానాన్ని ఖండిస్తున్నా దరఖాస్తుదారులు




అమరావతి :ఎంతో మంది పోరాటఫలితంగా అవినీతి అక్రమార్కుల పాలిట బ్రహ్మాస్త్రం,సామాన్యుడి చేతిలో పాశుపతాస్త్రం ఐన సమాచారహక్కు చట్టం ఏర్పాటు అయింది .అలాంటి చట్టాన్ని పరిరక్షించి ఎవ్వరి రికమండేషన్ లేకుండా ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్యుడు కి తక్కువ ఖర్చుతో సకాలం లో సంపూర్ణ0గా సమాచారాన్ని ఇప్పించాల్సిన ప్రస్తుత ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు అవినీతి అక్రమార్కులైన ప్రభుత్వ అధికారులకు వంతపాడుతూ వారు చెప్పింది వేదంగా విని దేశం లో ఎక్కడ లేని కొత్త సంప్రదాయాన్ని ఇటీవల కాలం లో ఆంధ్ర ప్రదేశ్ లో సమాచార హక్కు ధరకాస్తుదారులపై ఉక్కుపాదం మోపడం విచారకరం అని రాష్ట్రం లో పలువురు సమాచార దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..ఇటీవల కాలం లో వరుసగా పలువురు సహా ధరకాస్తుదారులపై రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు ఏకపక్షంగా ఆదేశాలు ఇస్తూ వారికీ సమాచారం ఇవ్వాల్సిన పనిలేదు ...వారిపై పోలీస్ కేసులు నమోదు చేయండి ..వారు దరఖాస్తులు పెట్టకుండా బ్లాక్ చేయండి అని సమాచార హక్కు చట్టం లో లేని నిబంధనలు సృష్టించి సహా దరఖాస్తుదారులు ను భయభ్రాంతులకు గురి చేస్తూ వ్రాతపూర్వక ఆదేశాలు ఇవ్వడం ఏమిటి అని పలువురు సహా ధరకాస్తుదారులు విచారం వ్యక్తం చేస్తున్నారు ..ఒకవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు ప్రతి సభలో ..ప్రతి సందర్భం లో అవినీతి అక్రమాలు చేసే అధికారులను ప్రజల ముందర నిలబెట్టి వారి అక్రమాలను బయటపెడుతూ తాటతీస్తా ..తోక కట్ చేస్తా ఇంకోసారి ప్రజల నుంచి పిర్యాదులు వచ్చాయి అంటే నీమీద కఠిన చర్యలు తీసుకొంటాను అని ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తూ వారికీ చెమటలు పట్టిస్తుంటే ...అవినీతి అక్రమాలు అడ్డుకోవాల్సిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు మాత్రం తమ దగ్గరకు వచ్చిన ధరకాస్తులపై విచారణ చేసి సకాలం లో సంపూర్ణంగా సమాచారం ఇవ్వని అవినీతి అధికారులు పై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకొని సహా ధరఖాస్తుదారులు కు అండగా ఉండాల్సిశేది పోయి తమ విధులు ,బాధ్యతలు మరిచిపోయి అవినీతి అధికారులతో అంటకాగి వారి నుంచి భారీ స్థాయిలో ముడుపులు తీసుకొని వారికీ వత్తాసు పలుకుతూ వారిమీద ఎక్కడ లేని ప్రేమ చూపిస్తూ ధరకాస్తుదారుల ముందరే ఎలాంటి విచారణ లేకుండా అవినీతి అధికారులు చెప్పిందే తడువుగా వారి నుంచి ధరకాస్తుదారులపై రిటన్ కంప్లియెంట్ లు తీసుకొని సహధరఖాస్తు దారులు పై నిషేధాలు విధించడం వారిపై కేసులు నమోదు చేయించడం దుర్మార్గం ఎంత వరకు న్యాయం అని సహా ధరకాస్తుదారులు వాపోతున్నారు ..అధికారపార్టీ కి కొమ్ముకాసే పత్రికల్లో ముఖ్య0గా గతంలో సమాచార హక్కు చట్టాన్ని భుజాన వేసుకొని ప్రజల్లో కి తీసుకెళ్లి మేము సహా చట్టానికి వారసులం అని చెప్పుకొంటున్న ప్రతికలో మెయిన్ పేజీలో బ్యానర్ ఐటం గా పెడుతూ సహా ధరఖాస్తుదారులపై తప్పుడు కధనాలు వండి వారిస్తు సమాచార కమిషనర్లు శునకానందం పొందుతున్నారు అని సహా దరఖాస్తుదారులు ఆక్రోశం వెళ్ళబుస్తున్నారు ..ఇటీవల సహా ధరఖాస్తుదారులపై సమాచార హక్కు కమిషన్ తీసుకొన్న చర్యలు పరిశీలించితే ఒక ధరఖాస్తుదారుడుపై ఒక మహిళా ఇచ్చిన పిర్యాదు పై ఆగమేఘాల మీద ఎలాంటి విచారణ లేకుండా ఏకపక్షంగా సహా ధరఖాస్థుదారుడు పై నిషేధం ఆర్డర్ ఇచ్చి ఆ ధరకాస్తుదారుడిపై డీజీపీ కేసు నమోదు ఆదేశాలు ఇచ్చివున్నారు .. ..ఇంకో ధరఖాస్తుదారుడు పై ఒక అవినీతి అధికారి ఇచ్చి ఫిర్యాదుపై ఎలాంటి విచారణ లేకుండా నిషేధం ఆర్డర్ ఇచ్చారు ..అధికారి ఇచ్చిన ఫిర్యాదును పరిశీలించితే ఆ ధరఖాస్తుదారుడు గతం లో ఐప్యాక్ లో పని చేసాడు అని అతను నక్సలైట్ అని మాజీ యం ఎల్ ఏ తో నిరంతరం తగువులాడుతాడు అని ఇలా తమకు నచ్చిన రకరకాలు కథనాలు అల్లి అవినీతి అధికారి పిర్యాదు ఇస్తానే సహా చట్టంకు సంబంధం లేని నిబంధనలు పెట్టి అతన్ని నిషేధించారు.. ఇంకో అతన్ని సహా దరఖాస్తు లు పెట్టి కమిషన్ దగ్గర విచారణకు హాజరు కాలేదు అని అతను ఒకే పార్మెంట్ లో ప్రభుత్వ కార్యాలయాలకు దరఖాస్తులు పెట్టాడు అని అతన్ని బ్లాక్ చేసారు ...ఇలా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 15 మంది సహా దరఖాస్తు ధారులపై అకారణంగా నిషేధం విధించి సహా ధరకాస్తుదారులపై కక్షతీర్చుకొన్నారు అని ధరకాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..సహా దరఖాస్తుదారుడు చట్టాన్ని అడ్డుపెట్టుకొని ఏదైనా తప్పుడు పనులు చేస్తే అందుకు నష్టపోయిన బాధితులు చట్ట ప్రకారం సాక్షాధారాలతో స్టేషన్ లో పిర్యాదులు ఇస్తారు .దానిపై పోలీసులు విచారించి చట్టప్రకారం చర్యలు తీసుకొంటారు .. కానీ ఆంధ్ర ప్రదేశ్ సమాచార కమిషనర్లు మాత్రం పోలీస్లు పాత్రా పోషించి సహా ధరఖాస్తుదారులపై ఏకపక్షంగా ఉక్కు పాద0 మోపుతున్నారు కానీ సకాలం లో సమాచారం ఇవ్వకుండా మానసికంగా ఆర్ధికంగా ఇబ్బందులు పెడుతున్న అవినీతి అధికారులపై మాత్రం ఎలాంటి చర్యలు లేవు అని దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు..గతం ఎప్పుడు రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు ఎవ్వరు ఇలా వ్యవహరించలేదు ..ప్రస్తుత రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు అవినీతి అధికారులను వెనకేసుకొస్తూ సహా ధరఖాస్తుదారులపై ఒంటి కాలి పై లేవడం ఏంది అని సహా దరఖాస్తుదారులు వాపోతున్నారు... అవినీతి అక్రమార్కుల నుంచి సమాచార ధరఖాస్తుదారులకు ప్రభుత్వం నుంచి రక్షణ కలిపించే విధంగా కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు వుమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము ప్రభుత్వం స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మినీ మ్యాతుస్ వీఎఈ.చీశీ. 33086/=ుఞూ/ఞవీడూ=/2010 - 1 -- ణ. 30.9.2010న జిల్లా కలెక్టర్ లకు జిల్లా ఎస్పీలకు మెమో జారీ చేసివున్నారు..ఈమెమో అమలు ఇచ్చేస్తున్నారా లేదా అనేది ఒక్క రోజుకూడా ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు జిల్లా కలెక్టర్లు తో కానీ జిల్లా ఎస్పీలతో కానీ రివ్యూ చేసిన దాఖలాలు లేవు అని సహా ధరకాస్తుదారులు చెబుతున్నారు ...సమాచార హక్కు చట్టాన్నీ పరిరక్షిస్తూ సహా ధరకాస్తుదారులకు రక్షణ కలిపించి సకాలంలో సంపూర్ణ0 గా సమాచారం ఇప్పించాల్సిన ప్రస్తుత రాష్ట్ర సమాచార హక్కు కమిషనర్లు అవినీతి అక్రమార్కులైన అధికారులతో కుమ్మకు ఐ సహా చట్టాన్ని సహా దరఖాస్తుదారులు ను ఇబ్బందులు పాలు చేసి గొంతునొక్కుతున్నారు అని సహా దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ..ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు నెలకు లక్షలాది రూపాయలు నెల జీతాలు టిఎ డీఏ రూపం లో తీసుకొంటూ వారు సహా దరఖాస్తుదారుల పట్ల వారు వ్యవహరిస్తున్న తీరుచూస్తే వీరు సహా చట్టానికి రక్షకులా ? లేదా భక్షాకులా ? అనేది అర్ధం కావటం లేదు అని సహా ధరకాస్తుదారులు ఆక్రోశం వెలుబుస్తున్నారు ..ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు సహా ధరఖాస్తుదారులపై వ్యవహరిస్తున్న తీరుపై రాష్ట్ర గవర్నరుకు రాష్ట్ర పతి కి పిర్యాదులు పంపివున్నారు అని తెలిసింది..ఉన్నత న్యాయస్థానాలను కూడా ఆశ్రయించేందుకు సమాయత్తమవుతున్నారు అని తెలిసింది ..ప్రస్తుత సమాచార హక్కు కమిషనర్లు సహా చట్టాన్ని సక్రమంగా పని చేయిస్తూ సహా ధరకాస్తుదారుల పట్ల వ్యవహరిస్తున్న తీరు మార్చుకొని సహా ధరఖాస్తుదారులకు అవినీతి అక్రమార్కుల నుంచి రక్షణ కల్పించి ప్రభుత్వ యంత్రాంగం నుంచి సకాలంలో సంపూర్ణంగా సమాచారాన్ని ఇప్పించి రాష్ట్ర ప్రభుత్వం తమకు అప్పగించిన విధులు పట్ల బాధ్యతతో వ్యవహరిస్తున్నాము అని నిరూపించుకోవాల్సిన బాధ్యత వుంది అని దేశం లో అన్ని రాష్ట్రల సమాచార హక్కు కమిషన్ లకు ఆదర్శంగా పనిచేసి సహా దరఖాస్తుదారుల పక్షపాతిగా వ్యవహరించి మంచి పేరు తెచ్చుకోవాలని రాష్ట్ర వ్యాప్తంగా సహా దరఖాస్తుదారులు రాష్ట్ర సమాచార హక్కు కమిషన్ ను కోరుతున్నారు

## తెలంగాణ డీజీపీగా బాధ్యతలు స్వీకరించిన సీవీ ఆనంద్



హైదరాబాద్ : తెలంగాణ డీజీపీగా సీనియర్ ఐపీఎస్ అధికారి సీవీ ఆనంద్ బాధ్యతలు స్వీకరించారు. శుక్రవారం డీజీపీ కార్యాలయానికి చేరుకున్న ఆయనకు పోలీసు ఉన్నతాధికారులు సాదరంగా స్వాగతం పలికారు. కార్యాలయ ఆవరణలో పోలీసుల నుంచి ఆయన గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆశయాలు, ఆకాంక్షలు నెరవేరేలా కృషి చేస్తానన్నారు. శాంతిభద్రతల కోసం అహర్నిశలూ శ్రమిస్తానని చెప్పారు. కొత్త టెక్నాలజీని మరింతగా వాడుకుంటూ సమర్థంగా పని చేస్తామన్నారు. నేరాల దర్యాప్తులో తెలంగాణ పోలీసులు ఇప్పటికే ఉత్తమ పని తీరు కనబరిచారన్నారు. డ్రగ్స్ నియంత్రణలో ఈగల్ పోలీసుబృందం బాగా కృషి చేస్తోందని అన్నారు. 1991 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన సీవీ ఆనంద్.. 2013 నుంచి 2016 వరకు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ విధులు నిర్వర్తించారు. 2017లో అదనపు డీజీపీగా పదోన్నతి పొందారు. 2021 డిసెంబర్ 24న హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా నియమితులైన ఆయన.. 2023 ఆగస్టు 7న డీజీగా పదోన్నతి పొందారు. 2024 సెప్టెంబర్ 7న రెండోసారి హైదరాబాద్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. 2025 సెప్టెంబర్ 27 నుంచి హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా పని చేశారు. ఆయన 2028జూన్ వరకు డీజీపీగా కొనసాగనున్నారు.

## పవన్ ఖేరాకు ముందస్తు అరెస్ట్ బెయిల్



న్యూఢిల్లీ : అస్సాం కేసులో కాంగ్రెస్ నేత పవన్ ఖేరాకు సుప్రీంకోర్టు శుక్రవారం ముందస్తు అరెస్ట్ బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసు రాజకీయ వైరం కారణంగా ప్రేరేపించబడినట్లు కనిపిస్తోందని, కస్టడీ విచారణ అవసరం లేదని జస్టిస్ జె.కె.మహేశ్వరి, జస్టిస్ అతుల్ ఎస్. చందుర్కర్ నేతృత్వంలోని ధర్మాసనం పేర్కొంది. రాజకీయ ప్రత్యర్థిపై దెబ్బకొట్టేట్లుగా అరెస్ట్ చేసే అధికారాన్ని అంత త్వరగా వినియోగించవద్దని అస్సాం రాష్ట్రాన్ని హెచ్చరించింది. వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుకు భంగం కలిగించరాదని 22 పేజీల ఉత్తర్వుల్లో పేర్కొంది. వ్యక్తిగత స్వేచ్ఛ వంటి అత్యంత విలువైన ప్రాథమిక హక్కును కేవలం రాజకీయ వైరం కారణంతో బంధించకూడదని, ఉన్నతమైన ప్రమాణాల వద్ద సమర్థించాలని పేర్కొంది. అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ భార్య రినికి భుయాన్ శర్మకి మూడు పాస్ పోర్ట్ లు ఉన్నాయని, విదేశాల్లో కంపెనీలు ఉన్నాయని పవన్ ఖేరా ఏప్రిల్ 5న జరిగిన మీడియా సమావేశంలో పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై అస్సాం సిఎం భార్య రినికి భుయాన్ శర్మ కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే.ం

## ఏప్రిల్‌లో జి ఎస్ టి వసూళ్లు రూ.2.43 లక్షల కోట్లు




న్యూఢిల్లీ : దేశంలో స్థూల వస్తు, సేవల పన్ను వసూళ్లు (జి ఎస్ టి ) రికార్డు స్థాయిలో నమోదయ్యాయి. ఏప్రిల్ నెలకు గానూ 8.7 శాతం వృద్ధితో రూ.2.43 లక్షల కోట్ల మేర వసూళ్లైనట్లు సంబంధిత వర్గాలు శుక్రవారం తెలిపాయి. ప్రభుత్వ గణాంకాల ప్రకారం.. దేశీయంగా విక్రయాలు పెరగడం, దిగుమతుల కారణంగా పన్ను వసూళ్లు ఈ స్థాయిలో పెరిగినట్లు పేర్కొన్నాయి. 2025 ఏప్రిల్‌లో రూ.2.37 లక్షల కోట్లు వసూలవగా, గత నెల కూడా జి ఎస్ టి వసూళ్లు రూ.2 లక్షల కోట్లు దాటిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ.. కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభ నెల కావడంతోనూ వసూళ్లు పెరిగినట్లు ఆ వర్గాలు వెల్లడించాయి. రిఫండ్ల సర్దుబాటు అనంతరం ఏప్రిల్ నెలకు నికరంగా జి ఎస్ టి వసూళ్లు రూ.2.11 లక్షల కోట్లుగా ఉన్నాయి. దేశీయంగా విక్రయాల ద్వారా 4.3 శాతం వృద్ధితో రూ.1.85 లక్షల కోట్ల మేర జి ఎస్ టి ఆదాయం సమకూరిందని, దిగుమతుల రూపంలో 25.8 శాతం వృద్ధితో రూ.53,861 కోట్ల వసూళ్లు నమోదైనట్లు వెల్లడించాయి.

## వాణిజ్య సిలిండర్ పై ఏకంగా రూ.993 పెంపు



న్యూఢిల్లీ : వాణిజ్య అవసరాలకు వినియోగించే గ్యాస్ సిలిండర్ ((19 కేజీలు) ధర భారీగా పెరిగింది. ఒక్క సిలిండర్ పై సగటున రూ.993 పెంచింది. పెంచిన ధరలు నేటి నుండి అమల్లోకి రానున్నాయని కేంద్రం వెల్లడించింది. గృహ అవసరాలకు వినియోగించే సిలిండర్ (14కేజీలు ) ధరలో మాత్రం ఎలాంటి మార్పు లేదని కేంద్రం ప్రకటించింది. ఇరాన్ పై అమెరికా, ఇజ్రాయిల్ ల దాడులతో చమురు రవాణాకు అంతరాయం నెలకొన్న సంగతి తెలిసిందే. ఫిబ్రవరిలో ఇరాన్ పై దాడులు ప్రారంభమైనప్పటి నుండి వాణిజ్య సిలిండర్ ధరను కేంద్రం మూడుసార్లు పెంచింది. మార్చిలో రూ.144, ఏప్రిల్ ఒకటిన రూ.195, ఇప్పుడు ఏకంగా రూ.993 పెంచింది. దీంతో ఒక్క సిలిండర్ ధర రూ.3వేలు దాటింది. పెరిగిన ధరలు రెస్టారెంట్లు, హోటల్స్ పై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతానికి పెట్రోల్, డీజిల్ ధరల్లో ఎటువంటి మార్పులేదు.ం

## మొజ్తాబా ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు



టెహ్రాన్ : అమెరికా దాడిలో ఇరాన్ సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ హతమయ్యారా? అసలు ఆయన బతికి ఉంటే.. బయట కనిపించడంలేదెందుకు? అని అమెరికా మీడియా పుకార్లను తెగ ప్రచారం చేస్తోంది. ఈ నేపథ్యంలో తాజాగా అమెరికా పుకార్లను ఇరాన్ సర్వోన్నత నాయకుడి కార్యాలయంలో అంతర్జాతీయ వ్యవహారాల ఉప మంత్రి, నిపుణుల సభ సభ్యుడు అయిన అయతొల్లా మొహ్సెన్ ఖోమీ తోసిపుచ్చారు. మొజ్తాబా ఖమేనీకి గాయాలైనప్పటికీ ఆరోగ్యంగా ఉన్నారని చెప్పినట్లు ఫార్స్ న్యూస్ ఏజెన్సీ నివేదించింది. కాగా, సుప్రీం లీడర్ మొజ్తాబా ఖమేనీ గురించి.. 'అతను ఎందుకు హాజరు కావడం లేదు? అతను ఆడియో లేదా వీడియో సందేశం ఎందుకు పంపడం లేదు? అతన్ని సందర్శించిన వారు ముందుకు వచ్చి ఎందుకు మాట్లాడటం లేదు?'లాంటి ప్రశ్నలు వేసి తమ నుంచి విషయాల్ని రాబట్టడానికి శత్రువు వేసే ఒక ఎత్తుగడ అని అన్నారు. అమెరికా దాడిలో ఖమేనీకి గాయాయ్యాయి. ఇప్పుడు ఇరాన్ అధికారులు సర్వోన్నత నాయకుడి ప్రాణాలను కాపాడటంపై దృష్టి సారించారు. "ప్రస్తుతం భూమిపై దైవసాక్షిగా ఉన్న గౌరవనీయులైన నాయకుడి ప్రాణాలను కాపాడటమే మాకు అత్యంత ముఖ్యమైన విషయం. ఆయనకు గాయాలైనప్పటికీ, సర్వశక్తిమంతుడైన దేవుడు ఆయనను షియాలకు ఒక నిధిగా కాపాడాడని నేను మీకు హామీ ఇస్తున్నాను ఖోమీ అన్నారు. బాంబు దాడి జరిగిన భవనంలోనే మొజ్తాబా ఖమేనీ ఉన్నారు. అయితే చివరికి ఆయన ప్రాణాలతో బయటపడ్డారని ఖోమి ధృవీకరించారు. పేలుడు జరగడానికి కేవలం కొన్ని నిమిషాల ముందు, దైవ సంకల్పం వల్ల అతను ఆవరణలోకి వెళ్ళాడు. దేవుడు అతన్ని కాపాడాలని కోరుకున్నాడు అని ఆయన చెప్పారు. ప్రస్తుతం ఖమేనీ సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు. ఆయన వ్యవహారాలను చురుకుగా నిర్వహిస్తున్నారు. ఆయన తన ప్రత్యక్ష పర్యవేక్షణతో చర్చలు, క్షేత్రస్థాయి కార్యకలాపాలకు సంబంధించిన విషయాలను పర్యవేక్షిస్తున్నారు అని ఖోమీ అన్నారు.

# బ్రహ్మాస్త్రం సిద్ధం!

### 'హూట్ రాకెట్ టార్పెడో' సిద్ధంగా ఉన్నట్లు ఇరాన్ ప్రకటన త్వరలోనే శత్రువుపై ప్రయోగిస్తామని వెల్లడి సముద్ర గర్భంలో 360 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లే ఆయుధం 15 కిలోమీటర్ల పరిధిలోని యుద్ధనౌకలు, జలాంతర్గాములను ధ్వంసం చేసే అవకాశం

అమెరికాతో రెండో విడత చర్చలు నిలిచిపోయిన నేపథ్యంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. అమెరికాకు గుండెపోటు తెప్పించే రహస్య అస్త్రం సిద్ధంగా ఉందని తేల్చిచెప్పింది. దాని గురించి తెలిస్తే శత్రువులు భయకంపితులు కావడం తథ్యమని పేర్కొంది. ఇదొక 'సూపర్ వెపన్'అని ఇరాన్ నేవీ కమాండర్ షహ్రామ్ ఇరానీ తేల్చిచెప్పారు. శత్రువుపై త్వరలోనే ఈ కొత్త అస్త్రం ప్రయోగిస్తామని అన్నారు. రహస్య అస్త్రం ప్రస్తుతం శత్రువు పక్కనే ఉందని వెల్లడించారు. అది చూసి వారి(అమెరికా) గుండె పేలిపోదనే ఆశిస్తున్నట్లు తెలిపారు. ఇరాన్ చెబుతున్న రహస్య ఆయుధం 'హూట్ రాకెట్ టార్పెడో'కావొచ్చని రక్షణ రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఇది సముద్ర గర్భంలో తుపాకీ తూటాలాగా శరవేగంగా ప్రయాణిస్తూ శత్రు దేశాల యుద్ధ నౌకలు, జలాంతర్గాములను తుత్తునియలు చేసే ఆయుధం. అనుకూలతలే కాకుండా కొన్ని ప్రతికూలతలు కూడా ఉన్నాయని అంటున్నారు.

### అసలేమిటి హూట్ టార్పెడో?

ఈ ఆయుధాన్ని తొలిసారిగా 2006లో ఇరాన్ రహస్యంగా పరీక్షించింది. అత్యంత వేగంగా ప్రయాణించడం ఈ టార్పెడో ప్రత్యేకత. శత్రుదేశాలు ప్రతిస్పందించేలోపే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. దీని గురించి బయటి ప్రపంచానికి అంతగా తెలియదు. హూట్ అంటే పర్షియన్ భాషలో భారీ తిమింగలం. నీటి అడుగున అత్యంత వేగంగా దూసుకెళ్లే ఆయుధాల్లో హూట్ సైతం ఉన్నట్లు ఇరాన్ చెబుతోంది. కానీ, రష్యా వద్ద ఇంతకంటే మెరుగైన సూపర్--కావిటేటింగ్ టార్పెడో ఉంది. ఇది 1990వ దశకంలోనే రష్యా నావికాదళంలోకి ప్రవేశించింది. సంప్రదాయ టార్పెడోల కంటే సూపర్ టార్పెడోలు కొంత భిన్నమైనవి. ఇవి అండర్‌వాటర్ గైడెడ్ క్షిపణుల్లాంటివి. సముద్ర గర్భంలో గంటకు 60 నుంచి 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తాయి. కానీ, హూట్ టార్పెడో 360 కిలోమీటర్ల వేగంతో దూసుకెళ్లగలదని ఇరాన్ చెప్పుకుంటోంది. అదే నిజమైతే మాత్రం ఇదొక గొప్ప ముందడుగు అవుతుంది. నీరు అత్యంత శక్తివంతమైన నిరోధకం. గాలి కంటే వెయ్యి రెట్లు ఎక్కువ సాంద్రత కలిగి ఉండటం వల్ల నీటి అడుగున ప్రయోగించిన ఆయుధాలు వాటి వేగాన్ని చాలావరకు కోల్పోతాయి. నీటిలో గంటకు 360 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే ఆయుధాన్ని అభివృద్ధి చేయడం సామాన్యమైన విషయం కాదు. నీటి అడుగున హూట్ చుట్టూ గ్యాస్ బుడగ ఏర్పడుతుంది. అది నీటి నిరోధకతను గణనీయంగా తగ్గిస్తుంది. దాంతో హూట్ వేగంగా ముందుకు సాగుతుంది.

హూట్ రాకెట్ టార్పెడో 200 కిలోలకుపైగా వార్‌హెడ్లను(శక్తివంతమైన పేలుడు పదార్థాలు) మోసుకెళ్లగలదు. హూట్ వేగమే దాని ప్రతికూలతగా చెప్పొచ్చు. అధిక వేగం కారణంగా ఇంధనం అత్యంత వేగంగా దహనమవుతుంది. దీనివల్ల టార్పెడో కేవలం 15 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటుంది. అంటే



ప్రయోగించిన చోటునుంచి 15 కిలోమీటర్ల పరిధిలోని యుద్ధనౌకలు, జలాంతర్గాములను మాత్రమే ధ్వంసం చేయగలదు.

సంప్రదాయ టార్పెడోలు సాధారణంగా 30 కిలోమీటర్ల పరిధిని కలిగి ఉంటాయి. హూట్ అస్త్రాన్ని విజయవంతంగా పరీక్షించారే తప్ప ఏనాడూ యుద్ధక్షేత్రంలో ప్రయోగించలేదు. ఒకవేళ అమెరికా యుద్ధనౌకలు, విమాన వాహన నౌకలు, సబ్‌మెరైన్లను లక్ష్యంగా చేసుకొని ప్రయోగిస్తే ఎంతవరకు ఆశించిన ఫలితాలు వస్తాయో ఇరాన్ సైనికాధికారులు చెప్పలేకపోతున్నారు. ఇలాంటి సూపర్ టార్పెడోల వేగం, శబ్దం చాలా ఎక్కువ. కచ్?చతంగా లక్ష్యాన్ని ఛేదించడం కష్టమని అంటున్నారు. అమెరికాకు చెందిన భారీ విమాన వాహక నౌక 'యూఎస్ఎస్ అబ్రహం లింకన్'ప్రస్తుతం ఇరాన్ సమీపంలోనే మోహరించి ఉంది. దీనికి అనేక అంచెల్లో బలమైన రక్షణ వ్యవస్థ ఉంది. హూట్ టార్పెడోతో ఢీకొట్టడం అంత సులువు కాదని అమెరికా నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

హూట్ టార్పెడోను సబ్‌మెరైన్లు, నౌకలు, స్పీడ్‌బోట్ల నుంచి ప్రయోగించవచ్చు.

హూట్ రేంజ్ 15 కిలోమీటర్లే కాబట్టి దగ్గరగా వచ్?చనప్పుడు శత్రుసైన్యం ముందుగానే కనిపెట్టి ప్రతిదాడి చేసేందుకు ఆస్కారం ఉంది. ఇరాన్ తన హూట్ సూపర్ టార్పెడోను ప్రయోగించగల ఏకైక ప్రదేశం హార్మూజ్ జలసంధి వంటి పరిమిత జలాల్లో మాత్రమే. ఇరాన్ చేతిలో ఆకస్మిక దాడికి గురవుతామన్న అంచనాతో అమెరికా విమాన వాహక నౌకలు హార్మూజ్‌కు దూరంగా ఉంటూ, సురక్షితమైన దూరాల నుంచే తమ కార్యకలాపాలను నిర్వహిస్తున్నాయి. ఒకవేళ హూట్ టార్పెడో అద్భుతంగా పనిచేసి అమెరికా విమాన వాహక నౌకను తాకితే, అది గణనీయమైన నష్టాన్ని కలిగించగలదు. కానీ, అందుకు అవకాశాలు తక్కువేనని నిపుణులు పేర్కొంటున్నారు.

# సరస్సు అడుగున నగరం!

### కిర్గిస్తాన్‌లో బయటపడ్డ చారిత్రక టోర్ ఐగిర్ ఆనవాళ్లు రష్యా పురావస్తు పరిశోధకుల అన్వేషణలో గుర్తింపు రాతి దూలాలతో నిర్మించిన కట్టడాలు, సిరామిక్ కళాఖండాలు వెలుగులోకి..

అది కిర్గిస్థాన్‌లోని ఇస్సిక్ కుల్ ఉప్పునీటి సరస్సు. ప్రపంచంలో ఎన్నో చెరువులుండగా దీని గురించే ఎందుకు చెప్పుకోవాలంటే ఆ చెరువు కింద ఓ పురాతన నగరం దాగి ఉంది కాబట్టి! 15వ శతాబ్దంలో సంభవించిన భారీ భూకంపం టోరు ఐగిర్ అనే నగరాన్ని నాశనం చేయగా అనంతర కాలంలో సంభవించిన మార్పులతో అక్కడ ఏర్పడిన ఉప్పునీటి సరస్సు ఆ నగరాన్ని మింగేసింది. అయితే పశ్చిమాసియా దేశాల్లో మధ్యయుగ నివాస ప్రదేశాల గురించి అధ్యయనం చేస్తున్న రష్యా పరిశోధకుల బృందం.. అంతర్థానమైన సిల్క్‌రూట్ ఆనవాళ్లను వెలికితీయడంతోపాటు 13, 14వ శతాబ్దాల నాటి నెక్రోపోలిస్ సైట్‌ల శోధన మొదలుపెట్టింది. ఈ క్రమంలో రష్యాకు చెందిన అండర్‌వాటర్ ఆర్కియాలాజిస్ట్ మ్యాక్సిమ్ మెన్షికోవ్ ఆధ్వర్యంలోని పరిశోధన బృందం ఇస్సిక్ కుల్ సరస్సు కింద దాగి ఉన్న టోరు ఐగిర్ నగరాన్ని గతేడాది గుర్తించింది.



### క్రీస్తుపూర్వ నగరమిది..

క్రీస్తుపూర్వం ఒకటవ శతాబ్దంలో వర్తక, వాణిజ్యం కోసం సిల్?కరూట్‌లో ఏర్పడిన నగరాల్లో టోరు ఐగిర్ నగరం కూడా ఒకటి. చైనా నుంచి పశ్?చమ దేశాలకు ప్రయాణించే వర్తకులకు ఇది మజిలీ నగరంగా ఉండేది. ఈ నగరం ఆనవాళ్లను గుర్తించేందుకు సరస్సు అడుగుకు వెళ్లిన పరిశోధకులకు ఇటుకలతో నిర్మించిన కట్టడాలు, టర్కీ రాజవంశీయుల, ఇస్లామిక్ పాలన ఆనవాళ్లు, ఇస్లాం సంప్రదాయ సమాధులు కనిపించాయి. ధాన్యాన్ని పిండి చేయడానికి ఉపయోగించిన మన తిరగలి వంటి సాధనాలు, చెక్క, రాతి దూలాలతో నిర్మించిన భవనాలు, సిరామిక్ కళాఖండాలు కూడా కంటబడ్డాయి. అక్కడ ఓ మసీదు, స్నానశాల, ఇస్లామిక్ విశ్వవిద్యాలయంతోపాటు చక్కటి ఎక్స్‌టీరియర్‌తో ఒక కమ్యూనిటీ బిల్డింగ్ కూడా ఉంది. అండర్ వాటర్ ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్ షూటింగ్ ప్రక్రియల ద్వారా నీటి అడుగున ఉన్న నగరం గురించి అండర్‌వాటర్ ఆర్కియాలజిస్టులు ప్రపంచానికి తెలియచేశారు. ఈ ఫొటోలను పరిశీలిస్తే నాటి భవన నిర్మాణంలో కాలి?చన ఇటుకలను ఉపయోగించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వాడుకలో ఉన్న ఇటుకలతో పోలిస్తే నాటి ఇటుకలు పరిమాణంలో చాలా పెద్దవి. ఒక్కమాటలో చెప్పాలంటే టోరు ఐగిర్ నగరం క్రీస్తు పూర్వం 1,300 నుంచి 3,300 ఏళ్ల మధ్య విరాజిల్లిన సింధు నాగరకతను గుర్తుచేసింది.

# బీటలువారిన ఒపెక్!

అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ఒకటి తలిస్తే జరిగేది ఎప్పుడూ మరోటి. ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై క్షిపణుల వర్షం కురిపిస్తే అది నాలుగురోజుల్లో పాదాక్రాంతమవుతుందని అంచనావేసుకుని ప్రారంభించిన యుద్ధం కాస్తా వికటించి ఆయన ఆ ఊబిలో కూరుకుపోయారు. దాన్నుంచి ఎలా బయటపడాలో తెలియని తరుణంలో పశ్చిమాసియాలో ఆయన ఉద్దేశించని పరిణామం సంభవించింది. మే 1 నుంచి పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ (ఒపెక్)నుంచి తప్పుకోవాలని నిర్ణయించినట్టు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) ప్రకటించింది. దాన్నుంచి మాత్రమే కాదు... 2016లో ఏర్పడిన 'ఒపెక్ ప్లస్'నుంచి కూడా వైదొలగనున్నట్టు తెలిపింది. ఒపెక్‌లో సభ్యత్వం తీసుకోని రష్యావంటి ఇతర చమురు ఉత్పత్తి దేశాలతో ఈ గ్రూప్ ఏర్పడింది. ఒపెక్ ప్రపంచ చమురు ఉత్పత్తుల పరిమాణాన్నీ, ఎగుమతుల్నీ, వాటి ధరల్నీ నిర్దేశిస్తున్న కీలక సంస్థ. ప్రపంచ ఆర్థికవ్యవస్థ తీరుతెన్నులు దానిపైనే ఆధారపడతాయి. ప్రపంచ పెట్రో ఉత్పత్తుల్లో ఒపెక్ వాటా మూడోవంతుకన్నా ఎక్కువ. ఒపెక్ నుంచి తప్పుకోవాలన్న యూఏఈ ఆలోచన చాలా పాతది. కానీ ఎప్పటికప్పుడు వాయిదా వేసుకుంటూ వచ్చింది. కానీ ఇరాన్ యుద్ధంతో అది తుది నిర్ణయానికొచ్చింది. ఒపెక్ సంస్థ ఆవిర్భావానికీ, విస్తరణకూ పాశ్చాత్య బహుళజాతి సంస్థల నిర్వాకం కారణం. చమురు దేశాలు ఎంత ఉత్పత్తి చేయాలో, ఏ ధర నిర్ణయించాలో అవి నిర్దేశించేవి. వాటి చెప్పుచేతల్లో ఉండటం ఇక సాధ్యంకాదన్న నిర్ణయానికొచ్చిన చమురు దేశాలు 1960 సెప్టెంబర్‌లో బాగ్దాద్‌లో సమావేశమై ఒపెక్ ఏర్పాటుకు తీర్మానించాయి. ఇరాన్, కువైట్, ఇరాక్, సౌదీ అరేబియా, వెనెజులా దేశాలు ఇందులో భాగస్వాములు. 1967లో యూఏఈ చేరింది. 1973లో అరబ్--ఇజ్రాయెల్ యుద్ధంలో ఇజ్రాయెల్‌ను వెనకేసుకొస్తున్న అమెరికా, నెదర్లాండ్స్, దక్షిణాఫ్రికా, పోర్చుగల్ తదితర దేశాల వైఖరిపై ఆగ్రహించిన ఒపెక్... చమురు ఉత్పత్తిని గణనీయంగా తగ్గిస్తూ, ఆ దేశాలకు ఎగుమతుల్ని నిషేధించింది. దాంతో పెను సంక్షోభం ఏర్పడింది. అనంతరకాలంలో ఈ దేశాలన్నీ అమెరికాకు సాగిలబడ్డాయి. అది వేరే కథ! ఒపెక్‌లో రాజుకుంటున్న అసంతృప్తికి సౌదీ పెద్దన్న పాత్ర పోషిస్తుండటం ఒక కారణం. ఏ దేశం ఎంత ఉత్పత్తి చేయాలో అదే నిర్ణయించటంవల్ల తమకు అన్యాయం జరుగుతున్నదని సభ్యదేశాల్లో ఎప్పటినుంచో అసంతృప్తి ఉంది. అందుకే 2019లో ఖతార్, ఆ మరుసటి ఏడాది ఈక్వెడార్, 2024లో అంగోలా సంస్థనుంచి వైదొలగాయి. ఆ వరసలో యూఏఈ నాలుగో దేశం. అంతర్జాతీయ చమురు ధరల్ని బట్టి ఉత్పత్తిని



నియంత్రించుకుంటూ, అది కోరుకున్న ధరలో ఉండేలా చూసుకోవటం ఒపెక్ అలవాటు. తన తొలి ఏలుబడిలో ఒపెక్ దేశాలపై ట్రంప్ తీవ్రంగా విరుచుకుపడిన సందర్భాలున్నాయి. చమురు ధరలు పెంచుతూ ప్రపంచ ఆర్థికవ్యవస్థను అస్తవ్యస్థం చేస్తున్నాయన్నది ఆయన ఆరోపణ. అయితే 2020లో కోవిడ్ సమయంలో పాతాళానికి పడిపోయిన చమురు ధరలతో దివాలా స్థితికి చేరిన అమెరికన్ సంస్థల్ని కాపాడుకునేందుకు ఉత్పత్తిని తగ్గించమని ఒపెక్‌ను వేడుకున్నది కూడా ఆయనే. సౌదీ తీరుపై యూఏఈ ఆగ్రహంతో ఉండటానికి కారణం ఉంది. అది ప్రస్తుతం రోజుకు 35 లక్షల బ్యారెళ్ల చమురు ఉత్పత్తి చేస్తోంది. తనకున్న సామర్థ్యంతో అంతకన్నా ఎక్కువ చేయగలిగినా, సౌదీ అరేబియా నిర్దేశిస్తున్న కోటా ఆటంకంగా ఉంది. వచ్చే ఏడాదికల్లా దాన్ని 50 లక్షల బ్యారెళ్లకు పెంచాలంటే తప్పుకోవటమే ఉత్తమమని అది భావిస్తోంది. ఈలోగా ఇరాన్ యుద్ధం దాని సమస్యల్ని పెంచింది. గల్ఫ్ దేశాల్లో ఇరాన్ దాడుల్లో ఆ దేశమే అధికంగా నష్టపోయింది. కనుకనే ఈ బాదరబందీని వదుల్చుకోవాలని నిర్ణయించుకుంది. పర్యవసానంగా వెనువెంటనే అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధర మూడు శాతం పెరిగిన మాట వాస్తవమే అయినా, దీర్ఘకాలంలోగానీ దాని అసలు ప్రభావం కనబడదు. యూఏఈ మిత్రదేశంగా భారత్‌కు ఈ పరిణామం లాభదాయకమే. కానీ ఒపెక్ ఎలాంటి ఆంక్షలు పెడుతుందో చూడాలి. మొత్తానికి ఇన్నాళ్లూ కలిసికట్టుగా ఉన్నట్టు కనబడిన గల్ఫ్, ఒపెక్ బీటలువారుతున్నాయి. ఈ పరిణామం పశ్చిమాసియాలో అమెరికా పలుకుబడిని తగ్గిస్తుంది. ఇరాన్ పాదాక్రాంతం మాటేమో గానీ... అమెరికాకు ముమ్ముందు ఇది సమస్యాత్మకం.

# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!



తెలుగు నటి శ్రీలీల డ్యాన్స్‌లు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ర లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు - మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. దీనికి అచంచలమైన సంకల్పం ఓపిక ఎంతో అవసరం. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణజ్ఞాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకో వడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్స్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.

# బన్నీ ఫ్యాన్స్‌కు టెస్ట్ టైమ్.. రాకా కోసం ఇంకా ఎంత వెయిట్?








ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ రాకా చుట్టూ తాజా బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట 2027 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు ఆ టైమ్‌లైన్‌ను మిస్ అయ్యే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా రిలీజ్ డిసెంబర్ 2027 లేదా సంక్రాంతి 2028కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై రిలీజ్ వాయిదా వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తితో పాటు కొంత ఆందోళనను కూడా పెంచుతున్నాయ్

2027 ఏప్రిల్ వరకు రాకా షెడ్యూల్స్ ఈ ఊహాగానాలకు కారణంగా మారింది ముంబై షూటింగ్ నుంచి బయటకు వచ్చిన ఓ చిన్న క్లూ. చిత్ర యూనిట్ ఉపయోగిస్తున్న ఐడెంటిటీ ట్యాగ్‌పై ఉన్న వివరాల ప్రకారం, షూటింగ్ షెడ్యూల్ ఏప్రిల్ 2027 వరకూ కొనసాగవచ్చని సంకేతాలు కనిపించాయి. సాధారణంగా పెద్ద సినిమాలకు లాంగ్ షెడ్యూల్స్ ఉండటం కొత్త విషయం కాదు. కానీ రాకా విషయంలో ఈ స్థాయి లాంగ్ షూటింగ్ ఎందుకు అవసరమైంది అన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ అట్లీ తన స్టైల్‌కు తగ్గట్టుగా ప్రతి సీన్‌ను గ్రాండియర్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఉంది. రాకా హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా ఇక ఈ ఆలస్యానికి మరో కీలక కారణంగా చెప్పబడుతున్నది భారీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన పలువురు టెక్నీషియన్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఈ సినిమా, పోస్ట్ ప్రొడక్షన్‌కే ఎనిమిది నెలల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉందని ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే, రాకా విజువల్ పరంగా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫ్యాన్స్ మిక్స్డ్ రియాక్షన్స్ అయితే ఈ భారీ స్కేల్ ఒకవైపు హైప్‌ను పెంచుతుండగా, మరోవైపు వెయిటింగ్ టైమ్ కూడా పెరుగుతోంది. కాగా ఈ విషయంలో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రియాక్షన్ మిక్స్డ్‌గా ఉంది. మంచి క్వాలిటీ కోసం ఎంతైనా వెయిట్ చేస్తామని ఓ వర్గం చెబుతుండగా, ఇంకా ఎంత కాలం వెయిట్ చేయాలంటూ మరొక వర్గం ప్రశ్నిస్తోంది. అల్లు అర్జున్ ఫ్యాన్‌బేస్‌లో మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతూనే ఉంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న రాకా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తోందని స్పష్టమవుతోంది. అందుకే మేకర్స్ రిలీజ్ టైమింగ్ విషయంలో కూడా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి 2028 సీజన్‌ను టార్గెట్ చేస్తే, భారీ బాక్సాఫీస్ రన్ సాధించే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, ఇతర స్టార్ సినిమాలతో క్లాష్ ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తికర అంశంగా మారింది. మొత్తానికి, భారీ అంచనాలు, విస్తృతమైన నిర్మాణ ప్రక్రియ, హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వర్క్ అన్నీ కలిపి రాకాను ఒక లాంగ్ గెస్టేషన్ ప్రాజెక్ట్‌గా మార్చుతున్నాయి.

# త్రిష కృష్ణన్ 100 కోట్ల సామ్రాజ్యం 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!





దక్షిణాది సినీ పరిశ్రమలో -ఎవర్ గ్రీన్ క్వీన్-గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో -జోడి- చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం.

త్రిష ఆదాయ వనరులను పరిశీలిస్తే.. ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. -పొన్నియిన్ సెల్వన్- వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ - చెన్నైలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు - వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను



చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.

# పెయింటింగ్ చీరలో కాయాదు స్టన్నింగ్ లుక్స్



అస్సాం నుంచి వచ్చి సౌత్ ఇండియాను తన నటనతో పలుకరిస్తున్న యంగ్ బ్యూటీ కాయాదు లోహర్, తాజాగా షేర్ చేసిన ఫోటోలతో నెట్టింట మంటలు పుట్టిస్తోంది. షీర్ ఆర్గాంజా చీరలో, చేతితో గీసిన బొటానికల్ ప్రింట్స్ మెరుస్తుంటే, ఒక అందమైన పెయింటింగ్ లా కనిపిస్తున్న కాయాదును చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. ఒకవైపు గ్లామర్ ఒలికిస్తూనే, మరోవైపు నటనకు ఆస్కారం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్న కాయదు లేటెస్ట్ లుక్స్ ఇప్పుడు వైరల్ అవుతున్నాయి. ఆ వివరాలు చూద్దాం..

అస్సాం నుంచి వెండితెరకు.. కాయాదు జర్నీ:

తేజ్‌పూర్ కు చెందిన కాయాదు లోహర్, తన అందం మరియు అభినయంతో చాలా తక్కువ సమయంలోనే మల్టీ లాంగ్వేజ్ యాక్ట్రెస్‌గా పేరు తెచ్చుకుంది. 2021లో 'ముగిల్ పేట' అనే కన్నడ సినిమాతో కెరీర్ ప్రారంభించిన ఈమె, ఆ తర్వాత మలయాళ, మరాఠీ చిత్రాల్లో నటించి మెప్పించింది. ముఖ్యంగా 2025లో విడుదలైన 'డ్రాగన్' అనే తమిళ సినిమా ఆమె కెరీర్‌ను మలుపు తిప్పింది. ఈ సినిమా తెచ్చిన గుర్తింపుతో ఇప్పుడు సౌత్ ఇండియన్ సినిమా అంతా కాయదు వైపు చూస్తోంది.

హ్యాండ్ పెయింటెడ్ చీరలో అదిరిపోయే అందం: తాజాగా సోషల్ మీడియాలో కాయాదు పోస్ట్ చేసిన ఫోటోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. రంగు రంగులతో కూడిన హ్యాండ్ పెయింటెడ్ బొటానికల్ ప్రింట్స్ ఉన్న షీర్ ఆర్గాంజా చీరలో ఆమె ఎంతో హుందాగా కనిపిస్తోంది. దీనికి కాంబినేషన్‌గా సేజ్ గ్రీన్ కలర్ బ్లౌజ్ ధరించి, మోడ్రన్ అండ్ ట్రెడిషనల్ లుక్‌ను పర్ఫెక్ట్‌గా మేనేజ్ చేసింది. మినిమల్ మేకప్ మరియు సింపుల్ హెయిర్ స్టైల్‌తో కాయాదు నిజంగా ఒక అందమైన కావ్యంలా ఉందంటూ నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. తెలుగు సినిమాల్లో బిజీ - వరుస ప్రాజెక్టులు: తెలుగు ప్రేక్షకులకు 'అల్లూరి' సినిమాతో పరిచయమైన కాయాదు, ఇప్పుడు టాలీవుడ్‌లో కూడా బిజీ అవుతోంది. ఇటీవల విశ్వక్ సేన్ సరసన 'ఫంకీ' అనే కామెడీ మూవీ తో మన ముందుకు వచ్చింది. ఇక నేచురల్ స్టార్ నాని నటిస్తున్న 'ది పారడైజ్' లో కూడా ఒక కీలక పాత్ర పోషిస్తోంది. అంతేకాకుండా, మలయాళంలో టొవినో థామస్ సరసన 'పల్లిచట్టంబి' వంటి క్రేజీ మూవీ లో నటిస్తుంది. నటనకు ఆస్కారమున్న వైవిధ్యమైన పాత్రలను ఎంచుకోవడమే ఆమె సక్సెస్ సీక్రెట్ అనిపిస్తోంది. ఒకప్పుడు మోడలింగ్‌లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్న కాయదు, ఇప్పుడు సౌత్ ఇండియాలో బిజీయెస్ట్ నటిగా మారుతోంది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, ప్రతి సినిమాలో తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకుంటోంది. తాజాగా విడుదలైన ఫోటోలు చూస్తుంటే, ఆమె ఫ్యాషన్ సెన్స్ కూడా నెక్స్ట్ లెవల్‌లో ఉందని అర్థమవుతోంది. మరిన్ని వైవిధ్యమైన సినిమాలతో కాయదు బాక్సాఫీస్ వద్ద కూడా తన సత్తా చాటాలని ఆశిద్దాం.







# వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం..

షూటింగ్ క్లైమాక్స్‌కు - చైతన్య ఖుషి: నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం.

చైతూ కెరీర్‌లోనే భారీ బడ్జెట్: ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

క్రేజీ కాస్టింగ్ - మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ: సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది.

అక్కినేని ఫ్యాన్స్‌కు పండగే.. చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.

Printed, Polished, Owned by BESTHA SHIVA RAMUDU & Printed UTTEJITA PRINTERS H.NO -801, BUDHAWAR PETA, KURNOOL, ANDHRA PRADESH - 518001.
APTEL2023/88704 & Published at D.No.4-458, PAIGEAR, NANDAVARAM, V&P. KURNOOLD.T. (A.P)-518343,CELL:9494741301.